RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 188 శుక్రవారం, నవంబర్ 14 2025, పేజీలు - 8 వెల : 3/-




# అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఆహ్వానం

**ఢిల్లీ:** హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు ప్రపంచ పెట్టుబడిదారులకు హైదరాబాద్‌ను ఉత్తమ గమ్యస్థానంగా మార్చుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన ప్రదర్శించారు. గత 23 నెలల కాలంలో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్రస్థానంలో ఉన్న హైదరాబాద్.. ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తోపాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడుల్నా, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్




వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ్య ద్వారమని సీఎం కొనియాడారు. జీసీసీలకు గమ్యస్థానంగా ఉన్న భాగ్యనగరంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితోపాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యతమని ఆయన వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరిగానే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వారికి వివరించారు. చైనా1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి వివరించిన తెలంగాణ రైజింగ్–2047 విజన్‌పైదిగ్గజాలు ప్రశంసలు కురిపించారు.

## భాగ్యనగరంలో హై అలర్ట్

### బస్టాండ్, రైల్వే స్టేషన్లలో విస్తృత సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 13:** భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాగా. రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.



## ఏపీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన రెన్యూ పవర్ సంస్థ



**విశాఖపట్నం, నవంబర్ 13:** విశాఖలో రేపు, సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రా మికవృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేల ప్రత్యక్షంగా ఉద్యో గాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్ఏ, క్రియేటివ్ సెన్సార్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫ్రికర్సర్ ఫ్రి సింగిల్ క్రిస్టర్ క్యా తోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూ లులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నా యన్నారు. ఈ అవగాహన ఒప్పందాలు స్వర్ణాంధ్రా విజన్ 2047 సాధించడంలో కీలక భూమిక పోషిస్తాయని. వికాసిత్ భారత్ వైపు నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## రైతుల సమస్యలపై కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్ :**సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావుమరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షా లతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడ లింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశా లు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర() కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి( మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్, నవంబర్ 13:** తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

## నెక్స్‌ట్ అధికారం మనదే



**హైదరాబాద్ :** టాలీవుడ్ హీరో ప్రభాస్ పెద్దమ్మ శ్యామల దేవి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ పెళ్లి వేడుకలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆమె తారసపడ్డారు. దీంతో కేటీఆర్ ఆమెను ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా శ్యామల దేవి అధికారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నెక్స్‌ట్ అధికారం మనదే అని కేటీఆర్‌తో ప్రభాస్ పెద్దమ్మ శ్యామల దేవి అన్నారు. కేటీఆర్ కూడా స్పందిస్తూ శ్యామల దేవికి థ్యాంక్స్ చెప్పారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. రెండోసారి కూడా అంటే 2018లోనూ బీఆర్ఎస్ ఘన విజయం సాధించి.. మళ్లీ అధికారం చేపట్టింది. ఈ రెండు పర్యాయాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిపారు కేసీఆర్. ఇక 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అయితే రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదు. ఎందుకంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి వరకు సంపూర్ణంగా అమలు కాకపోవడమే. హైదరాబాద్‌లో హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూలగొట్టడం. సీఎం స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడడం కూడా రాష్ట్ర ప్రజానీకానికి నచ్చడం లేదు. ఈ క్రమంలోనే ప్రజలందరూ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్

### - ఆ పాత్ర ఎంతో ఆకట్టుకుంది



**అమరావతి:** ఎర్రచందనం అక్రమ రవాణా పై తాను చదివిన ఓ పుస్తకం ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అక్రమ రవాణాలో ఓ వ్యక్తి తనను తాను ఎలా కింగ్ పిన్‌లా మార్చుకున్నాడో చూసి షాక్ అయినట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు పవన్. 'కొంతకాలం క్రితం నేను ది వైల్డ్ ఈస్ట్ చదవడం మొదలుపెట్టాను. ఆ పుస్తకంలోని వివరాలు ఎంతో ఆశ్చర్యకరమైనవి. ఈ పుస్తకం శేషాచలం ప్రాంతం, తూర్పు కనుమలలో ఎర్రచందనం దోపిడీ గురించి చెబుతుంది. మన విలువైన సహజ వనరులను వ్యవస్థ ముందే ఎలా దోచుకున్నారో చూపిస్తుంది. రాజకీయాల వెనుక దాక్కున్న కొంతమంది నాయకులు పూర్తి స్థాయి మాఫియా బాస్‌లాగా ఎలా వ్యవహరించారో ఇది వెల్లడిస్తుంది. వారిలో ఒక పాత్ర నా దృష్టిని ఆకర్షించింది. దాదాపు ఒక సినిమాలాగా ఎర్రచందనంపై దురాశతో అధికారాన్ని వాడుకని ఓ చిన్న కాంట్రాక్టర్ మొత్తం నేర సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించాడో చూపించాడు రచయిత. మీరు ఆ పుస్తకం చదివినప్పుడు, నేరాన్ని అర్థం చేసుకోలేరు. భూమి, అడవులు, ప్రకృత, ప్రజలపై ద్రోహాన్ని అనుభవిస్తారు' అని పవన్ కల్యాణ్ తెలిపారు. కాగా, గత శనివారం నాడు తిరుపతి మంగళంలో ఎర్రచందనం గోడౌన్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు.

## వివాదానికి ఫుల్‌స్టాప్

### - మంత్రి కొండాసురేఖపై నాగార్జున కేసు విత్ డ్రా



**హైదరాబాద్:** టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున కుటుంబం గురించి మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై నాంపల్లి ప్రత్యేక కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశాడని తెలిసిందే. అయితే చాలా రోజులుగా కొనసాగుతున్న మంత్రి కొండా సురేఖ–నాగార్జున ఫ్యామిలీ వివాదానికి ఫైనల్‌గా పుల్‌స్టాప్ పడింది. పరువు నష్టం దావాకు సంబం ధించి నాంపల్లి ప్రత్యేక కోర్టులో నేడు విచారణ జరుగనున్న నేపథ్యంలో నాగార్జున కేసు విత్‌డ్రా చేసుకు న్నాడు. కోర్డులో విచారణకు ఒక రోజు ముందే అర్ధరాత్రి మంత్రి కొండా సురేఖ నాగార్జునకు క్షమాపణలు చెబుతూ సోషల్‌మీడియాలో ఒక పోస్టు పెడుతూ.. గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాతాపం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నాంపల్లి కోర్టులోని పరువు నష్టం దావా కేసును నాగార్జున విత్ డ్రా చేసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య నెలకొన్న వివాదానికి శుభం కార్డు పడింది.

## లోక్ అదాలత్లను సద్వినియోగం చేసుకోవాలి

**- జిన్నారం ఎస్సై హనుమంతు**




**పటాన్చెరు,జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:**15న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని చేసుకోవాలని జిన్నారం ఎస్సై హనుమంతు అన్నారు. గురువారం ఆయన పోలీస్ స్టేషన్లో ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్లో వివిధ కేసులు, వివాదాలు రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. "రాజీమార్గమే రాజమార్గం" అని అంటే సమస్యలను కోర్టుల్లో సంవత్సరాల పాటు లాగకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం ఉత్తమమని ఆయన సూచించారు. త్వరలో జరిగే లోక్ అదాలత్లను మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పారిశ్రామికవేత్తల నుంచి ఆస్తి పన్ను వసూళ్లు




**పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను ప్రక్రియకు సంబంధించి అధికారులు సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ కిషన్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియను ముమ్మరం చేయాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు. అనంతరం అమరా ల్యాబ్ పరిశ్రమ తరపున శ్యాంసుందర్రావు 1 లక్ష 68 వేల 582 వందలు, మీనాక్షి షెల్టర్ పరిశ్రమ తరఫున ఇమామ్ బక్షి 3 లక్షల 2వేల రూపాయల ఆస్తి పన్నును చెక్కుల రూపంలో కమిషనర్ కిషన్కు అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పారిశ్రామిక ప్రతినిధులు, గృహ యజమానులు ఎప్పటికప్పుడు ఆస్తి పన్ను చెక్కులు డీడీలు హ్యాండ్ మిషన్ ద్వారా లేదా ఆన్లైన్లో చెల్లింపులు చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి ఆర్ఓ నర్సింలు ఏ ఏ కిష్టయ్య వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## పోడు రైతులను అరిగోస పెడుతున్న సర్కార్

**- పోడు పట్టాలు ఇవ్వకుండా.?**

**- రైతుల చేతులకు బేడీలు వేస్తారా**

**- ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**



**పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:** పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఇవాళ అయన మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లా లక్షిడిపేట ఫారెస్ట్ ఆఫీస్ వద్దకు తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ వినతి పత్రం అందించేందుకు వచ్చిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. గత 20 ఏండ్లగా భూమిని నమ్ముకొని సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారులు బెదిరింపులు అక్రమ కేసులు బనాయించడం ఏంటి? అని ప్రశ్నించారు. 'ఇప్పటి కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు పోడు భూములకు పక్కా పట్టాలిస్తామని ... కల్లి బోల్లి మాటలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక రైతుల చేతులకి సంకెళ్లు వేయడం ఎంతవరకు సబబు.? ' ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర ఇప్పటివరకు లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టి నామరూపాలు లేకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన 27 మంది పోడు రైతుల మీద వారెంట్ జారీ చేయడం .. ఫారెస్ట్ అధికారులు బెదిరింపులకు పాల్పడడం దారుణం. ఇప్పటికే పోడు రైతుల విషయంలో వారికి న్యాయం చేసేలా బీజేపీ పోరాటం చేస్తుంది.. రైతుల పక్షాన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఫారెస్ట్ అధికారుల వేధింపులు, పోలీసుల అక్రమ అరెస్ట్ లు ఆపి, వారికి పోడు పట్టాలను అందించాలని డిమాండ్ చేస్తున్న. లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతాం.' అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి మౌలాలి లో అగ్ని ప్రమాదం

**౨- శ్రీసాయి రోహిత్ మార్కెటింగ్ కు భారీగా ఆస్తినష్టం**



**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మున్సిపాలిటీ మౌలాలి లో ప్లైవుడ్,అల్యూమినియం, గ్లాస్ , హార్డ్ వేర్ షాప్ లో బారీ అగ్నిప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపినా వివరాల ప్రకారం లక్ష్మణ్ కుమార్ అనే వ్యక్తి ప్లాట్ నెం. 66, కృష్ణ నగర్ రోడ్ నెం. 7 ఎదురుగా, ఎన్ఎఫ్సీ మెయిన్ రోడ్, మౌలాలి నందు శ్రీ సాయి రోహిత్ మార్కెటింగ్ పేరున అల్యూమినియం, ప్లైవుడ్, గ్లాస్, హార్డ్వేర్ మరియు ఇతర సంబంధిత వస్తువుల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కాగా తేదీ 12 నవంబర్ 2025 సాయంత్రం 8:15 గంటలకు తన దుకాణాన్ని మూసి ఇంటికి వెళ్లారు. సుమారు 8:45 గంటలకు పక్కనే ఉన్న కేజీఎన్ ఫర్నిచర్ షాపు నుండి ఫోన్ కాల్ ద్వారా తన దుకాణంలో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్నాడు. ఆయన అక్కడికి చేరుకునే సరికి, కుషాయిగూడ పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, పరిసరాల్లోని దుకాణ యజమానులు మరియు స్థానిక నివాసితులు మంటలను అదుపు చేశారు. మంటల కారణంగా దుకాణంలోని అనేక వస్తువులు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ.. సుమారుగా 10 లక్షల రూపాయల నష్టం జరిగినట్టు ప్రాథమిక సమాచారం.ఈ అగ్నిప్రమాదానికి ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

**- వియెన్ డాంగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు వారాల కార్యశాల నిర్వహణ**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హోచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్ %-% చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి' అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు.రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడానికి, ప్రయోగాలు చేయడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు. కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా వస్తాయో యువకులు గ్రహించినప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు.'నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో



కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నించడానికి, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం, వాతావరణం ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది' అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు. వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు.దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో, డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యా భాగస్వామ్యాలను పెంపొందించడంలో, విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నాలు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు.అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.

## వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించాలి!

**- బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి.**

**- సీఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి!!**

**కాప్రా,(వాస్తవ తెలంగాణ)కమలనగర్ లో భవన** నిర్మాణ కార్మిక సంఘాల జె.యన్.టి యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎస్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు నాయకులు జే వెంకన్న,ఎస్.బి.ఎన్.కే. ఎస్ నాయకులు జి చంద్రమౌళి,యు కుమార్ స్వామి,ఐ.ఎఫ్.టి.యు నాయకులు శివ బాబు,బి.ఎన్.ఆర్ .కే. ఎస్ నాయకులు సూర వెంకటయ్య,ఏ.ఐ. టి.యు.సి నాయకులు జె.వెంకటరమణ,ఎన్. నరసింగరావు,ఐ.ఎఫ్. టి.యూ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూతెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలన్నారు.జీవో నెంబర్ 12 సవరించి,ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు.
నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా గుర్తింపు లేని ప్రైవేట్ బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు తిరిగి బోర్డులో జమ చేయాలని1996 కేంద్ర చట్టం నిబంధనలను దిక్కరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కార్మికులకు ఉపయోగపడని సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని 60 సంవత్సరాల వయసు పై పడిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం పిల్లలకు స్కాలర్ షిప్ లు,గృహవాసతి కల్పించాలన్నారు. సహజ మరణానికి రూ.ఐదు లక్షల పెంచాలన్నారు. రెన్యువల్ కానీ లేబర్ కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని భవన నిర్మాణ



కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సిఎస్సి హెల్త్ టెస్టుల పేరుతో ప్రభుత్వం సుమారు 500 రూ.కోట్ల దుర్వినియోగం చేసిందని కార్మికులకు అవసరం లేకున్నా హెల్త్ టెస్టులు చేయించుకోకపోతే లేబర్ కార్డులు తొలగిస్తామని కార్మికులను బెదిరిస్తూ టెస్టులు చేస్తున్నారని 33 జిల్లాలలో ఏడు కేంద్రాలను ఎంపిక చేసుకుని ఏడు మంది ల్యాబ్ మేనేజర్లు పెట్టి ఈ టెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హెడ్ ఆఫీస్ హైదరాబాద్ సోమాజిగూడ లో ఉంది.టెస్టులు ఒక్కో కేంద్రంలో రోజుకు 100 నుండి 150 వరకు టెస్టులు చేస్తున్నారని ఒక కార్మికునికి టెస్ట్ చేస్తే రూ.3,256/-లు సిఎస్సి సంస్థకు బోర్డు నుండి చెల్లిస్తున్నారు. రోజువారిగా ఏడు సెంటర్లలో సుమారు 1000 మందికి టేస్ట్ చేయడం జరుగుతుంది. ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 1000 మంది కార్మికులకు టెస్టు చేశారని టెస్ట్ చేసిన ఎంప్లాయ్ కి సిఎస్సి సంస్థ వారు రూ.90 చొప్పున ఇస్తున్నారని ఒక నెలకు 30000 మందికి,సంవత్సరానికి మూడు లక్షల అరవై వేల మందికి టెస్టులు చేస్తున్నారని ఇప్పటివరకు వెల్ఫేర్ బోర్డు నుండి సుమారు రూ.500 కోట్లు టెస్టుల పేరుతో దుబారా చేస్తున్నారని అన్నారు. ఈ టెస్ట్ ల వల్ల కార్మికులకు ఎలాంటి ఉపయోగము లేదని ఏ ప్రభుత్వ హాస్పిటల్లోనైనా హెల్త్ టెస్టులు చేస్తారని మీరు టెస్టులో మాత్రమే చేసి డాక్టర్ని సంప్రదించండి అని చెప్తారు.కావలసిన మందులు వాటికి అయ్యే ఖర్చులు కార్మికులే భరించాల్సి ఉంటుంది.ఈ టెస్టులు కూడా సక్రమంగా రావడం లేదు.ఉన్న జబ్బులు లేనట్టుగా లేని జబ్బులు ఉన్నట్టుగా చూపుతున్నారు.సిఎస్సి నుండి ఓ వ్యక్తి యూరిన్ బ్లెడ్ తీసుకొని వెళ్లి అన్ని టెస్టులు చేస్తున్నారు.ఒక్కసారి టెస్టులు చేయించుకున్న కార్మికుల రిపోర్టు బోర్డ్ కు పంపించి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి కోట్లరూపాయల నిధులు డ్రా చేస్తున్నారు.ఇది తప్పని మాట్లాడిన ఎంప్లాయిస్ ని కూడా విధులనుండి తొలగిస్తున్నారు.ప్రస్తుతం కార్మికులకే కాకుండా వారి కుటుంబంలో అందరికి టెస్టులు చేయించాలని,అడగమని కార్మిక నాయకుల వద్దకు వచ్చి బోర్డ్ కు రిప్రజెంటేషన్లు ఇవ్వమని అడుగుతున్నారు.వారే రిప్రజెంటేషన్స్ తయారు చేసి నాయకులతో సంతకాలు చేయించుకొని బోర్డ్ కు పంపుతున్నారు.ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు అన్ని కార్మిక,ప్రజా,స్వాతంత్ర సంఘాలు,రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టుకొని వెల్ఫేర్ బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల కోసమే ఖర్చు చేయుటకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

## రాంకీ సంస్థ లారీలపై నిరసన రోడ్డుపై బైఠాయించినా బీజేపీ నాయకులు

**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా జవహర్ నాగర్ మున్సిపాలిటీ పరిధిలో రాంకీ సంస్థ లారీల వలన చాలా వరకూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. లారీలు వస్తున్నా క్రమంలో చెత్తా రోడ్లపై పడటం, రోడ్డు గుంతలు పడి, రోడ్డు సమస్యలు ఎక్కువ అవుతున్నాయి అని జవహర్ నాగర్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దా ఎత్తున నిరసన వ్యక్తం చేసి రోడ్డు పై బైఠాయించారు. ఈ క్రమం లోనే జవహరనగర్ పోలీసు అధికారులు అడ్డుకొని స్టేషన్ కు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అధ్యక్షులు ఖాళీకోట కమలాకర్, బీజేపీ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి రంగుల శంకర్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## తమ పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** గురువారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నరసింహ రెడ్డి ల తమ పుట్టిన రోజు సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి మరియు సీనియర్ నాయకులు కొత్త నరసింహ రెడ్డి గార్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి పంపిణీలో ఇబ్బందులు తలెత్తితే ఉద్యమాలకు సిద్ధం

- రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలు ఉన్న పంపిణీలో
- జాప్యం ఎందుకు.. అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం
- ప్రజల దాహార్తి తీర్చిన తర్వాతే పరిశ్రమలకు నీటి సరఫరా
- మూడు నెలలకు ఒకసారి సైతం మంచినీరు రావడం లేదు అధికారులు తీరు మార్చుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు.
- గ్రామీణ నీటిపారుదల అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రతి రోజు స్వచ్ఛ జలాలు అందించాల్సిన గ్రామీణ నీటిపారుదల విభాగం అధికారులు నీటి పంపిణీ అంశంలో ఘోరంగా విఫలం అవుతున్నారని.. ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాలకు మూడు నెలలకు ఒకసారి మంచినీరు సరఫరా అవుతున్నాయని.. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యు ఎస్) అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం, లకడారం, ఇస్నాపూర్, పాశమైలారం, క్యాసారం, చిట్కుల్, తెల్లాపూర్ పరిధిలోని పోచారం, ఇంద్రేశం పరిధిలోని బచ్చుగూడ, ఇంద్రేశం, రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్నకంజర్ల, ఐనోలు, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సుల్తాన్పూర్, వడకపల్లి, దాయర తదితర గ్రామాలకు గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సక్రమంగా మంచినీరు పంపిణీ కావడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మనిషి జీవనానికి అత్యంత కీలకమైన తాగునీటిని అందించడంలో విఫలమైతే ప్రజలు నమ్ముకుని ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. సింగూరు, కాళేశ్వరం రిజర్వాయర్లలో మంచినీటి నిల్వలు సరిపడా ఉన్నప్పటికీ పంపిణీ అంశంలో ఎందుకు విఫలమైతున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇదే అంశంపై గతంలోనూ సమీక్ష సమావేశాలు నిర్వహించిన మార్పు రాకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పలు గ్రామాలకు మూడు నెలలకు ఒకసారి మంచి నీరు విడుదల అవుతున్నాయని.. ప్రజలు ఎలా బతకాలని ఆయన ప్రశ్నించారు. పాశమైలారం పారిశ్రామిక వాడకు మాత్రం నిరాటంకంగా మంచినీరు సరఫరా అవుతున్నాయని. ప్రజలకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమకు నీళ్లు అందించడానికి తాము వ్యతిరేకించడం లేదని. ప్రథమ ప్రాధాన్యతగా ప్రజలకు అందించిన తర్వాతనే మిగతా విభాగాలకు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మంచినీటి పంపిణీ అంశంపై నిత్యం గ్రామీణ ప్రాంతాలు, కాలనీల ప్రజల నుండి వందలాది ఫిర్యాదులు తమకు అందుతున్నాయని.. ఇదే పరిస్థితులు కొనసాగితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ బిందెలతో రహదారుల ఇబ్బందించే పరిస్థితులు తలెత్తకుండా తక్షణమే పంపిణీ అంశంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తనను నేరుగా సంప్రదించాలని. ప్రభుత్వంతోపాటు సిఎస్ఆర్ నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే జీఎంఆర్ అధికారులకు సూచించారు. రాబోయే వారం రోజులలో పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి.. ప్రతి గ్రామానికి నిర్దేశించిన విధంగా మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నాయకులు గురు ప్రసాద్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లీ నవంబర్ 13( వాస్తవ తెలంగాణ)** మేడ్చల్ జిల్లా బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్, కె పి హెచ్ బి 114 డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు కూకట్ పల్లీ కె పి హెచ్ బి సిబిసిఐడి బీఆర్ మెడోస్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కూకట్ పల్లీ ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు హాజరై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న చురుకుదనం,యువ కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# 60 లక్షల రూపాయలతో ఇంద్రేశం రహదారి మరమ్మతులు

- అతి త్వరలో పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ.. నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా పెద్ద కంజర్ల వరకు గల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అతి త్వరలో హెచ్ఎండిఏ ద్వారా రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు పరిధిలోని ఓఆర్ సర్వీస్ రోడ్డు నుండి ఇంద్రేశం మీదుగా పెందకంజర్ల వరకు 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బీటీ ప్యాచ్ వర్క్ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు. రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చుగూడెం, పోచారం తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి వరమ్మత్తులు చేపట్టారని. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రహదారి విస్తరణ పనులు సైతం ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి 20 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో బీటీ ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

- సుచిత్రలో విషాదం రాంపురం యువకుడి ఆత్మహత్యపై కేసు నమోదు




**పేట్ బషీరాబాద్.కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.** సిద్దిపేట జిల్లా రాంపురం గ్రామానికి చెందిన దుబ్బాక హరీష్ (26) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం రాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హరీష్ గత 20 రోజుల క్రితం జీవనోపాధి కోసం సుచిత్రకు వచ్చి జయశ్రీ బాయ్స్ హాస్టల్లో ఉంటూ రాపిడో బైక్ సర్వీస్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే, స్వగ్రామంలో వ్యవసాయ పనుల కోసం తీసుకున్న అప్పులు, ఆర్థిక భారంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు, నవంబర్ 12వ తేదీ రాత్రి 9:30 నుండి 10 గంటల మధ్య తన గదిలో ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

- రెవెన్యూ విభాగ ఫైల్స్ మంటల్లో ఆహుతి ప్రాణపాయం నుండి బయటపడ్డ ఎనిమిది మంది సిబ్బంది












**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో మున్సిపల్ కార్యాలయం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో, నిమిషాల్లోనే రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫైల్స్, రికార్డులు, కంప్యూటర్లు, ఫర్నిచర్ మంటల బారిన పడ్డాయి. మంటలు తీవ్రమై దట్టమైన పొగలు కమ్ముకోవ డంతో కార్యాలయంలో ఉన్న సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. అప్పటికే విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది జిహెచ్ఎంసి సిబ్బంది ప్రాణాపాయం నుండి కేవలం క్షణాల వ్యవధిలో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే జీడిమెట్ల ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అగ్ని మాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా జీడిమెట్ల పోలీసులు వేగంగా స్పందించి లోపల చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

**- ప్రధాన ఫైల్స్ నష్టం విచారణలో అధికారులు**

ప్రాథమిక అంచనాల ప్రకారం రెవెన్యూ విభాగానికి చెందిన పలు ముఖ్యమైన ఫైల్స్ దగ్ధమయ్యాయి. ఆ ఫైల్స్ లో మున్సిపల్ పన్నులు, ఆస్తి పత్రాలు, ఆఫీస్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులు ఉన్నట్టు సమాచారం. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**- సందేహాల ముసుగు ు ఉద్దేశపూర్వకమా?**

రెవెన్యూ విభాగంలోనే మంటలు చెలరేగడం పలు అనుమానాలకు దారితీసింది. కొన్ని ముఖ్యమైన ఫైల్స్ ఇటీవల పరిశీలనలో ఉన్న నేపథ్యంలో ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికి తీయనున్నట్లు సమాచారం.

**- ప్రజల్లో ఆందోళన**

ఈ ఘటనతో స్థానిక ప్రజల్లో భయం, ఆందోళన వ్యక్తమవుతోంది. "మున్సిపల్ కార్యాలయంలో సురక్షా చర్యలు లేవు, అగ్ని మాపక పరికరాలు పనిచేయడం లేదు" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ అగ్నిప్రమాదం కుత్బుల్లాపూర్ లో చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ విభాగం ఫైల్స్ దగ్ధమవడం వల్ల రాబోయే రోజుల్లో పలు పరిపాలనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కౌంటింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారి కీలక ప్రకటన

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎవరు గెలవబోతున్నారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కౌంటింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ కీలక విషయాలు వెల్లడించారు. నవంబర్ 14వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు. స్పెషల్ పర్మిషన్‌తో ఈ సారి 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను అబ్జర్వ్ చేయడానికి స్పెషల్ అధికారిని కూడా ఏర్పాటు చేశామన్నారు.కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. కౌంటింగ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని.. స్క్రీన్ ద్వారా, యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.ఈ క్రమంలోనే జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సచివాలయంలో భారీ ప్రక్షాళన ఒకేసారి 134 మంది ఉద్యోగుల బదిలీ

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో ఒకేసారి ఏకంగా 134 మంది ఉద్యోగులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా కింది స్థాయిలోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు. అయితే ఒకేసారి ఇంత మందిని బదిలీ చేయడం కాస్త ఆసక్తికరంగా మారింది. క్రితం సంవత్సరమే ప్రభుత్వం.. ఉన్నతాధికారులను బదిలీ చేసింది. అప్పుడు వీరిని పక్కకు పెట్టింది. ఇప్పుడు ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం విశేషం.అయితే ప్రభుత్వం ఒకేసారి వీరందరిని బదిలీ చేయడం వెనక బలమైన కారణమే ఉంది. వీరంతా నిబంధనలకు వ్యతిరేకంగా ఒకే శాఖలో ఏళ్ల తరబడి కొనసాగుతున్నారు. దీనిపై ఎప్పటి నుంచో విమర్శలు వస్తున్నాయి. వీరిని బదిలీ చేయాలని కోరినా ప్రభుత్వం అప్పుడు స్పందించలేదు. కానీ తాజాగా ఒకేసారి 134 ఏఎస్ఓలను బదిలీ చేసింది. వీరిలో కొందరు సుమారు 12 సంవత్సరాలుగా ఒకే శాఖలో కొనసాగుతున్నారు. అలాంటి వారందరిని ప్రస్తుతం ఇతర శాఖలకు బదిలీ చేస్తూ.. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వీరి బదిలీకి సంబంధించి.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 134 మంది ఏఎస్ఓలను సచివాలయంలోని ఒక శాఖ నుంచి మరోక డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ), బీసీ సంక్షేమం, పౌర సరఫరాలు, వ్యవసాయం, పశు సంవర్ధక, అడవులు, హోం, సాగునీటి పారుదల, పరిశ్రమలు, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, ఉన్నత విద్య, పురపాలక, మైనారిటీల సంక్షేమం, రెవెన్యూ, ప్రణాళిక, పంచాయతీరాజ్, గిరిజన, ఎస్సీ అభివృద్ధి, రవాణా, యువజన సర్వీసుల శాఖ, మహిళా సంక్షేమం శాఖల నుంచి ఈ 134 మంది ఏఎస్ఓలను బదిలీ చేశారు. ఇలా బదిలీ అయిన వారిలో ఎక్కువ మంది సాధారణ పరిపాలన శాఖ నుంచే ఉన్నారు.ఒక్క డిపార్ట్‌మెంట్ నుంచి ఏకంగా 28 మంది ఏఎస్ఓలను ప్రభుత్వం బదిలీ చేసింది.

# సొంత నిధులతో

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు, భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోర్ ను ఈ రోజు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(ప్రారంభించారు.సొంత నిధులతో బోర్ వేయించిన విప్లవ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే అభినందించారు.

# వారి రక్షణ బాధ్యత మాదే




**అమరావతి, నవంబర్ 13:** విశాఖ పెట్టుబడుల సదస్సుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారంమాట్లాడుతూ.. దాదాపు 3500 మంది పోలీసులతో పటిష్ట భద్రత చేపట్టామన్నారు. సదస్సుకు వచ్చే ప్రతీ వీఐపీ విమానాశ్రయంలో దిగిన దగ్గర నుంచి తిరిగి వారి గమ్యస్థానానికి చేరే వరకూ రక్షణ బాధ్యత తామే తీసుకున్నామన్నారు. భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కడా రాజీపడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా రాష్ట్రమంతటా పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని తెలిపా రు.తీవ్రవాదంతో పాటు రాజకీయ ఉగ్రవాదంపైనా ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. భాగస్వా మ్య సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాన్ని ఉపేక్షించమని మండిపడ్డారు. ఒకప్పుడు వలసలు వెళ్లే ప్రాంతంగా ఉన్న ఉత్తరాంధ్రకు ఇప్పుడు అంతా వలస వచ్చే ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి పారిపోయిన కంపెనీలు తిరిగి వస్తున్నాయం టే దానికి కారణం బ్రాండ్ సీబీఎన్, మంత్రి లోకేష్ కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదల అని పేర్కొన్నారు.

# వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు



**అమరావతి :** ఏపీలో మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు)వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీ సులు కేసు నమోదు చేశారు. పోలీసుల అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహి ంచడంతో పాటు పోలీసులను బెదిరిం చడం, విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రాజనారాయణ, మరికొందరు అనుచరులతో కలసి పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి , అడ్డుకున్న పోలీసులను నెట్టివేయడంపై పోలీసులు ఆగ్రహంతో ఉన్నారు .అనుమతులు లేవని చెప్పిన డీఎస్పీ అరవింద్, సీఐ వెంకటేశ్వర్లుతో వాగ్వాదానికి దిగారని పోలీసులు ఆరోపించారు.దీంతో వైసీపీ నాయకులపై 126(2), 351(3), 126(2), 132, 190 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిన్న వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ఆందోళనలునిర్వహించారు.

# వివేకా హత్య కేసులో లోతైన విచారణ జరగాలి: సునీత తరపు న్యాయవాది




**హైదరాబాద్, నవంబర్ 13:** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కుట్ర కోణం దాగి ఉందని సీబీఐ కోర్టుకు వైఎస్ సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు ఆయన విన్నవించారు. అలా కాకుంటే అసలు దోషులు తప్పించుకునే ప్రమాదం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. అలాగే ఈ కేసులో లోతైన దర్యాప్తు జరిపితే ఇప్పటి వరకు వెలుగు చూడని పలు సంచలన విషయాలు బయటకు వస్తాయని కోర్టుకు తెలిపారు.ఈ కేసులో సప్లిమెంటరి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని కోర్టును సునీత తరపు న్యాయవాది లూథ్రా కోరారు. ?వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తు జరపాలంటూ ఆయన కుమార్తె వైఎస్ సునీత గతంలో సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా.. తన వాదనలు వినిపించారు. తదుపరి విచారణను రేపటికి అంటే.. శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది. రేపు నిందితుల తరఫున వాదనలు కొనసాగనున్నాయి.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం




స్త్రీ శక్తి పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.సూపర్ సిక్స్‌లో భాగంగా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే ఈ పథకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించింది. ఆగస్టు 15వ తేదీ నుంచి ఇప్పటివరకు దాదాపు మూడు నెలల పాటు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. తాజాగా రెండున్నర నెలల్లో జారీ చేసిన జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన 400 కోట్లను విడుదల చేసింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీకి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# పెట్టుబడులతో ముందుకు రండి అంతా మాదే బాధ్యత



**విశాఖపట్నం, నవంబర్ 13:** విశాఖ అద్భుతమైన సాగర తీర నగరమని.. మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅన్నారు.(గురువారం) ఉదయం ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోందని తెలియజేశారు. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోందన్నారు. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలు భారతీయులే ఉన్నారన్నారు.ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయని.. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని.. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నామని సమావేశంలో చెప్పారు. ఇందులో భాగంగా భారత్ క్వాంటం మిషన్ ప్రారంభించిందని... దానిని అందిపుచ్చుకుని తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అలాగే డ్రోన్లు కూడా పెద్దఎత్తున వినియోగంలోకి తెస్తున్నామన్నారు. సివిల్ అప్లికేషన్లు, డిఫెన్సు రంగాల్లో వీటి తయారీ పెరగాలని... అందుకే ఏపీలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయని సీఎం అన్నారు. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా గణనీయంగా పెరిగిందని... సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో తాము బలంగా ఉన్నామని చెప్పారు. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో పెద్దఎత్తున పోర్టులను నిర్మిస్తున్నామన్నారు. రైల్వే నెట్వర్క్ కూడా పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశంలోని వివిధ నగరాల్ని అనుసంధానం చేస్తోందని సీఎం అన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని.. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోందని.. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చామని సమావేశంలో తెలిపారు.ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదని స్పష్టం చేశారు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తామన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వే గా ఉంటుందని తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉందని సీఎం అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీకి సాటి లేదన్నారు. వీటిని ఉపయోగించుకోవాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అం దులో ఏపీ ముందుంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సదస్సు



**అమరావతి, నవంబర్ 13:** మంత్రి నారాయణ (గురువారం) ఉదయం విశాఖ చేరుకున్నారు. సాయంత్రం 4 గంటలకు విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై జరిగే సదస్సుకు మంత్రి హాజరుకానున్నారు. సీఎం చంద్రబా బుతో నాయుడితో కలిసి సమావేశానికి హాజరవుతారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సదస్సులో నారా యణ ప్రసంగించనున్నారు. రేపు , ఎల్లుండి విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి పాల్గొన నున్నారు. భాగస్వామ్య సదస్సులో ఏపీ సీఆర్డీయేలో పెట్టుబడులు పెట్టే సంస్థలతో ఒప్పందాలు చేసుకోనున్నారు. సస్టైయినబుల్ సిటీస్‌కు సంబంధించి భాగస్వామ్యం సదస్సులో మంత్రి నారాయణ ప్రసంగించను న్నారు.మరోవైపు సీఐఐ సదస్సు నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపనున్నారు. ఈరోజు ఉదయం నోవోటెల్ హోటల్‌లో ఇండియా -యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరుకానున్నారు. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ ఇండియా - యూరోప్ కోపరేషన్ ఫర్ సస్టైయినబుల్ గ్రోత్ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరుగనుంది. రౌండ్ టేబుల్ సమావేశంలో గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చలు జరుగనున్నాయి.అలాగే మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, యాక్షన్ టెసా గ్రూప్ చైర్మన్ ఎన్ కె అగర్వాల్‌తో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండీ శంకర్ సుబ్రహ్మణియన్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్‌తో సీఎం సమావేశాలు జరుగనున్నాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు.

# పరకామణి కేసులో టీడీపీ జోక్యం ఉండదు



**తిరుపతి:** పరకామణి చోరీ కేసుపై సీఐడీ జరుపుతున్న దర్యాప్తులో టీడీపీ జోక్యం ఉండదని, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలంటూ ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌ను కోరారు. బుధవారం సాయంత్రం తిరుపతిలోని పద్మావతి అతిథి గృహం కాన్ఫరెన్సు హాలులో ఆయన టీడీపీ నేతలతోపాటు సీఐడీ చీఫ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. శ్రీవారి పరకామణిలో ఎన్ని వందల కోట్లు కొట్టేశారో తెలియాల్సి వుందన్నారు.ఈ కేసును నెలలోనే లోక్ అదాలత్‌లో రాజీ చేయడం వెనుక ఎవరున్నదీ ప్రజలకు తెలియాల్సి వుందన్నారు. హైకోర్టు ఇచ్చిన సమయం చాలకపోతే ఇంకా వ్యవధి తీసుకుని వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. టీటీడీకి ఆస్తులను బదిలీ చేసిన సమయంలో స్టాంప్ డ్యూటీ ఎవరు చెల్లించారో తేల్చాలన్నారు. దీని వెనుక ఎంత పెద్దవారున్నా వదలిపెట్టవద్దని కోరారు. నిక్కచ్చిగా, నిర్భయంగా విచారణ చేయాలని అభ్యర్థించారు. పరకామణి చోరీ కేసు రాజీకి కర్త, కర్మ, క్రియ అంతా భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, ధనంజయరెడ్డిలేనని ఆరోపించారు.వారి కుటుంబీకులు, బంధువుల ఆస్తులు వెలికి తీయాలని, పరకామణి చోరీ నిధులతో ఆస్తులు ఎక్కడెక్కడ కొనుగోలు చేశారో నిగ్గు తేల్చాలని కోరారు. దర్యాప్తులో తేల్చాల్సిన పలు సందేహాలకు సంబంధించి 27 అంశాలతో వినతి పత్రం ఇచ్చారు. ఆయన వెంట ఆయన వెంట తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, ఏపీ జీబీసీ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, ఏపీ బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, నాయీబ్రాహ్మణ కార్పొరే షన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నేతలు శ్రీధర్ వర్మ, కుమారమ్మ, మహేష్ యాదవ్, సూరా సుధాకరరెడ్డి, రజనీకాంత్ నాయుడు, పాతకం వెంకటేష్, వట్టికుంట శంకర్ తదితరులున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తుటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నుంచీ వినతి పత్రాన్ని తీసుకున్న సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్.. ఆ పత్రాన్ని హైకోర్టుకు అందజేస్తామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామన్నారు. లోతుగా విచారించి నిందితులకు శిక్ష పడేలా చూస్తామన్నారు. దేవుడి ఆస్తికి సంబంధించిన కేసు కాబట్టి నిర్భయంగా దర్యాప్తు చేస్తావ ని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

# ఏనుగుల సంచారం అధికారులకు డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు



**అమరావతి, నవంబర్ 13:** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ ప్రక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత అధికారులతో (గురువారం) ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు.దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రి డోలా



**విశాఖపట్నం, నవంబర్ 13:** విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం మాట్లాడుతూ. గత 5 ఏళ్ళ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. కూటమి పాలనతో రాష్ట్ర అభివృద్ధిలో నూతన అధ్యాయం మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ఊహించినదానికంటే ఎక్కువగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు.రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లోనే చంద్రబాబు, లోకేష్ కృషితో ఇప్పటి వరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, పెట్టుబడిదారుల్లో ఒక నమ్మకం, విశ్వాసం కలిగించారన్నారు. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గూగుల్ సంస్థ దేశంలోనే తొలిసారి డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారంటే ఇది రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. లోకేష్ శ్రమకు ఫలితంగా, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి లోకేష్ ది కీలక పాత్ర అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు.రేపు జరగబోయే సీసీఐ పార్టనర్షిప్ సమ్మిట్ రాష్ట్ర రూపురేఖలు మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర జీడీపీని పెంచడంలో దోహదం చేస్తుందన్నారు. వేగంగా బిజినెస్ చేయాలనుకునే వారు ఏపీని గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారు. పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయ్యే విధంగా కాలానుగుణ కార్యాచరణ కూడా చేపడతామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు పరిశ్రమలకు భూములిస్తుంటే వైసీపీ దుర్మార్గపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారి హయాంలో అన్నీ భూ కబ్జాలు.. భూ దోపిడీలే అంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే అప్పుడు పారిపోయిన కంపెనీలు తిరిగి ఇప్పుడు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# దుష్ట పరిపాలనకు చరమగీతం పాడతాం



**చెన్నై:** గడిచిన నాలుగున్నరేళ్లుగా మాయమాటలతో కపట నాటకా లాడుతున్న దుష్టశక్తుల పాలనకు చరమగీతం పాడను న్నామని, వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాశక్తి విలువ తెలియజేస్తామని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నేత విజయ్ ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం ఉదయం ఆయన ఓ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. అయితే ఎక్కడా డీఎంకే పేరు ప్రస్తావించకుండా ఆ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతోందంటూ ఆరోపణలు చేశారు.ఇటీవల కాలంలో పాలన, అధికారం తమ చేతుల్లో వుందని విర్రవీగుతున్న ఓ పార్టీ ఎప్పటిలాగే ప్రత్యర్థులపై అపవాదులను, పసలేని ఆరోపణలను, విమర్శలు చేయడానికి సిద్ధమైపోయిందన్నారు. ఆ పార్టీ పేరు ఏమిటో తన ప్రకటన ద్వారానే అందరికీ ఈపాటికీ తెలిసే ఉంటుందని డీఎంకేని పరోక్షంగా ప్రస్తావించారు. అవినీతి అక్రమాలకు పెట్టింది పేరుగా ఉన్న ఆ పార్టీ ప్రస్తుతం టీవీకేపై దుమ్మెత్తి పోయడాన్నే పనిగా పెట్టుకుందని విజయ్ విమర్శిం చారు.1969 నుండి ఆ పార్టీ తన ప్రత్యర్థులపై అపవాదాలు వేయడాన్నే పనిగా పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతూనే ఉందన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ తమ సిద్ధాంతాలను తెలిపి ప్రచారం చేయడానికి బదులుగా ఎప్పటిలాగే తమిళనాడు, తమిళ భాష, తమిళ జాతి, సంప్రదాయం అంటూ ఊదిన శంఖాలనే మళ్ళీ మళ్లీ ఊది ప్రజల చెవుల్ని ఊదరగొడుతోందని విజయ్ విమర్శించారు. తాజాగా 'మే?థో ఉత్సవాలు' పేరుతో అటకెక్కిన పాత గ్రంథాలను, తాళపత్రాల దుమ్ముధూళి తట్టి ప్రదర్శన శాలలు నిర్వహించే స్థితికి ఆ పార్టీ దిగజారి పోయిందని విమర్శించారు.పార్టీ పతాకం 75 యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లోనూ టీవీకేపైనే విమర్శలు చేశారని, వీటన్నింటికీ తోడు 'సర్'కు వ్యతిరేకంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన ధర్నాలోనూ టీవీకేపైనే తీవ్ర విమర్శలు చేశారని విజయ్ పేర్కొన్నారు. ప్రజాబలంతో దూసుకు వస్తున్న టీవీకే ధాటికి రాష్ట్రంలోని అవినీతి అక్రమాల ప్రభుత్వం కుప్పకూలి పడటం ఖాయమని ఆయన జోస్యం చేశారు.

# ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ కేసు పోలీసులకు చిక్కిన మూడో కారు



**ఢిల్లీ:** గత సోమవారం దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్ర కోట దగ్గర కారు బాంబ్ బ్లాస్ట్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఆత్మాహుతి బాంబు దాడిలో 11 మంది అమాయక పౌరులు చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడింది డాక్టర్ ఉమర్ నబీగా పోలీసులు తేల్చారు. కారులో దొరికిన కాలు నుంచి సేకరించిన డీఎన్ఏ.. ఉమర్ తల్లి డీఎన్ఏతో మ్యాచ్ అయింది. ఇక, ఇదే కేసుకు సంబంధించి ఉమర్ బంధువు ఫహీమ్‌ను ఫరీదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఖాండ్వాలిలో కారు పార్క్ చేసింది ఫహీమేనని గుర్తించారు.మూడో కారు స్వాధీనంఉగ్రవాదులు మొత్తం నాలుగు కార్లతో పేలుళ్లకు కుట్ర చేశారు. ఉమర్ ఐ20 కారులో ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. తాజాగా, మూడో కారును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐ20, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కార్లు ఉమర్ పేరు మీద రిజిస్టర్ అయి ఉన్నాయి. మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు ముజంమిల్ పేరు మీద రిజిస్టర్ అయి ఉంది. మారుతీ బ్రీజా కారు డాక్టర్ షహీనా పేరు మీద రిజిస్టర్ అయి ఉంది. దర్యాప్తు సంస్థలకు అల్ఫల కాలేజీలో కీలక ఆధారాలు దొరికాయి. ఉగ్రవాదులు కాలేజీలోని ల్యాబ్ నుంచి పలు కెమికల్స్ సేకరించినట్లు తెలుస్తోంది.దాదాపు 20 లక్షల రూపాయల డబ్బుల్ని కూడా సేకరించి ఉమర్‌కు ఇచ్చారు. గ్రూప్ సభ్యులంతా సిగ్నల్ యాప్‌లో టచ్‌లో ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. అధికారులు ఒక్కొక్కరిగా కేసుతో సంబంధం ఉన్నవారిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మొత్తం ఆరుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారిస్తున్నారు. వీరిలో ఫరీదాబాద్‌కు చెందిన కారు డీలర్ కూడా ఉన్నాడు. బాంబ్ బ్లాస్ట్ జరిగిన ఐ20 వైట్ కారును అమ్మింది అతడే. బాంబు దాడి జరగడానికి 13 రోజుల ముందే అతడు నిందితుడికి కారు అమ్మాడు.

# ఢిల్లీలో మరోసారి పేలుడు శబ్దం- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ స్థానికులు




**ఢిల్లీ :** దిల్లీలో మరోసారి పేలుడు శబ్దం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. మహిపాల్‌పుర్‌లో పేలుడు శబ్దం వచ్చిందని స్థాని కులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఎలాంటి పేలుడు ఆనవాళ్లు లేవని తెలిపింది. ఓ బస్సు టైరు పేలడంతోనే ఆ శబ్దం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మహిపాల్‌పుర్ ప్రాంతంలోని రాడిసన్ హోటల్ సమీపంలో గురువారం ఉదయం పెద్ద శబ్దం వినిపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఉదయం 9:18 గంటల సమయంలో ఈ సంఘటనకు సంబంధించి అగ్నిమాపక శాఖకు కాల్ వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ సంఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక దళం, పోలీసు బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. టైర్ పగలడం వల్లనే శబ్దం సంభవించిందని పోలీసులు నిర్ధరించారు. ఎలాంటి పేలుడు జరగలేదని ధ్రువీకరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక అధికారులు, స్థానిక పోలీసులు పేలుడు జరిగినట్లు సంకేతాలు ఏమీ కనిపించలేదని పేర్కొన్నారు. ధౌలా కువాన్ వైపు వెళుతున్న బస్సు వెనుక టైర్ పేలిపోయిందని, అందువల్ల శబ్దం వినిపించిందని ఓ అధికారి తెలిపారు. పరిస్థితి సాధారణంగానే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. కాగా నవంబర్ 10 న దేశ రాజధాని దిల్లీలో జరిగిన కారు పేలుడు తరువాత అధికారులు రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.పేలుడు ఘటనతో రాజధానిలో భద్రత కట్టుదిట్టం!మరోవైపు పేలుడుకు సంబంధించి, వివిధ రాష్ట్రాలకు చెందిన భద్రతా దళాలు పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు ఇతర బాంబు తయారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వారం ప్రారంభంలో హరియాణాలోని ఫరీదాబాద్?లో పలువురిని అరెస్టు చేశారు. పేలుడు జరగడానికి కొన్ని రోజుల ముందు జమ్మూ కశ్మీర్‌లో కొంతమందిని అరెస్టు చేశారు. పేలుడు జరిగిన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ కూడా మాడ్యూల్‌లో సభ్యుడని పోలీసులు తెలిపారు. మాడ్యూల్‌లో భాగమైన మరో ఇద్దరు వైద్యులతో అతనికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా దిల్లీ ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ పేలుడుకు కారణమైన కారులో లభించిన నమూనాలతో డాక్టర్ ఉమర్ నబీ డీఎన్ఏ మ్యాచ్ అయినట్లు పోలీసులు తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అంతకుముందు ఎర్రకోట వద్ద పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న ఉమర్ కూడా ప్రాణాలు కోల్పోయి ఉంటాడని అధికారులు అనుమానించారు. ఈ క్రమంలోనే పుల్వామాలోని అతడి కుటుంబసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. తాజాగా కారు నుంచి లభ్యమైన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలింది. దీంతో పేలుడు జరిగే సమయానికి అతడు వాహనంలోనే ఉన్నాడని అధికారులు నిర్ధరించారు.

# మద్యం కుంభకోణం కేసు




**ఛత్తీస్‌గఢ్ :** మద్యం కుంభకోణం కేసులో ఈడీ కీలక చర్యలు తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి తనయుడు భూపేష్ బఘేల్ కొడుకు చైతన్య బాఘేల్‌కు చెందిన రూ.61.20కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలిక ఈడీ జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద చర్యలు తీసుకుంది. ఈడీ వివరాల ప్రకారం.. స్వాధీనం చేసుకున్న ఆస్తుల్లో రూ.59.96కోట్ల విలువైన 364 ప్లాట్లు, వ్యవసాయభూమి సహా స్థిరాస్తులు ఉన్నాయి. అలాగే, బ్యాంక్ బ్యాలెన్స్, స్థిర డిపాజిట్‌లతో సహా రూ.1.24కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణంపై మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఈడీ తెలిపింది. రూ.2500కోట్ల విలువై మద్యం సిండికేట్‌లో చైతన్యది కీలకపాత్రని ఈడీ పేర్కొంది.ఈ నిధుల సేకరణ, పంపిణీకి సంబంధించిన అన్ని ప్రధాన నిర్ణయాలన్నీ ఆయన ఆదేశాల మేరకు తీసుకున్నట్లుగా ఆరోపించింది. చైతన్య బాఘేల్ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని అందుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. అక్రమంగా సంపాదించిన ఆదాయాన్ని తన రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా వైట్‌గా మార్చాడని పేర్కొంది. చైతన్య బాఘేల్ మద్యం కుంభకోణం నుంచి పొందిన నేర ఆదాయం తన యాజమాన్య సంస్థ మెస్సర్స్ బాఘేల్ డెలవలపర్స్ ఆధ్వర్యంలో తన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ విఠల్ గ్రీన్‌ను అభివృద్ధి చేయడానికి ఉపయోగించారని చెప్పింది. చైతన్య బాఘేల్‌ను మద్యం కుంభకోణం కేసులో ఈ ఏడాది జులై 18న అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో అనిల్ తుతేజా (మాజీ ఐఏఎస్), అరవింద్ సింగ్, త్రిలోక్ సింగ్ ధిల్లాన్, అన్వర్ ధేబర్, అరుణ్ పాటి త్రిపాఠి (ఐటీఎస్), కవాసి లఖ్మా (మాజీ ఎక్సైజ్ మంత్రి) ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జప్తు చేసిన రూ.61.20కోట్లు సుమారు.. రూ,215కోట్ల స్థిరాస్తుల స్వాధీనంలో భాగమేనని ఈడీ తెలిపింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొంది.

# బంగాల్‌లో ఎస్ఐఆర్ ఇప్పటివరకు 34లక్షల మంది ఆధార్ కార్డుదారులు మృతి



**బంగాల్ :** బంగాల్ లో ఆధార్ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 34 లక్షల మంది మరణించారని యూఐడీఏఐ అధికారులు ఎన్నికల సంఘానికి తెలిపారు. బంగాల్?లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతున్న నేపథ్యంలో యూఐ డీఏఐ అధికారులు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ మధ్య కీలక సమావేశం జరిగింది.ఓటర్ల జాబితాను ధ్రువీకరించడానికి, అందులోని వ్యత్యాసాలను గుర్తించడానికి అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్ని రాష్ట్ర సీఈఓలను కోరుతూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. “మరణించిన ఓటర్లు, జాబితాలో నకిలీ పేర్లకు సంబంధించి ఈసీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో మరణించిన వారిని గుర్తించేందుకు, జాబితా నుంచి తొలగించేందుకు యూఐడీఏఐ మాకు సహాయ పడుతుందని భావిస్తున్నాం” అని అధికార వర్గాలు పేర్కొన్నా యి.ఆధార్ ఎక్కువ బ్యాంకు ఖాతాలకు అనుసంధానమై ఉన్నందున ఈసీ అధికారులు బ్యాంకుల నుంచి కూడా సమా చారం సేకరిస్తున్నారు. ఏళ్ల తరబడి నుంచి అప్‌డేట్‌లు జరగని ఖాతాల వివరాలు బ్యాంకులు అందించాయి. ఈ సమాచారం ఆధారంగా ఓటర్ల జాబితాలో మరణించిన వారిని గుర్తించడం సులభమవుతుందని ఓ అధికారి చెప్పారు.మరోవైపు బంగాల్ అంతటా ప్రస్తుతం మరణించిన, నకిలీ ఓటర్లను తొలగిం చేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలి పారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ)లు ఇంటింటికీ వెళ్లి ఓట ర్ల సమాచారాన్ని సేకరిస్తున్నారని, 2025 ఎన్నికల జాబితాల ఆధారంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేస్తూ ధ్రువీకరణ ప్రక్రియ చేపడుతున్నారని పేర్కొన్నారు. అలా వారు సేకరించిన డేటాను 2002 ఎన్నికల జాబితాలతో పోల్చి వచ్చిన సమా చారాన్ని నిర్ధరిస్తున్నామని వెల్లడించారు.సీఈఓ కార్యాలయం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, బుధవారం రాత్రి 8 గంటల వరకు రాష్ట్రంలో 6.98 కోట్లకు పైగా (91.19 శాతం) గణన ఫారాలను పంపిణీ చేశారు. డ్రాఫ్ట్ రోల్‌లో చనిపోయిన లేదా నకిలీ ఓటర్లు ఉన్నట్లు తెలితే అందుకు సంబంధిత బీఎల్ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ధ్రువీకరణ ప్రక్రియలో కచ్చితత్వం, అప్రమత్తతను నిర్ధరించాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఈఆర్ఓ) సూచించి నట్లు వారు తెలిపారు.ఎస్ఆర్‌పై మమతా ఫైర్?!అంతకుముందు ఎస్ఐఆర్‌పై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రజలను వేధిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఈ ప్రక్రియను ఎందుకింత హడావుడిగా నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. దీన్ని వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ అనేది రెండు, మూడు నెలల్లోనే పూర్తయ్యే ప్రక్రియ కాదని, దీనిని బలవంతంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మాట్లా డుతున్నందుకు బీజేపీ తనను జైలుకు పంపినా, గొంతు కోసినా సరేనన్నారు. కానీ, ప్రజల ఓటు హక్కును కాలరాయొద్దని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ పేరుతో ప్రజలను కేంద్ర సర్కారు దోచుకుం టోందని ఆరోపించారు .బంగాల్, తమిళనాడుతో సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇటీవల ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైంది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గా ల్లో దాదాపు 51 కోట్ల మంది ఓటర్లను కవర్ చేయనున్నట్లు ఎన్నికల కమిషన్? తెలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ బంగాల్‌లో నిరసనలు కొనసాగు తున్నాయి. ఇటీవల మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

# భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం



**పాకిస్థాన్ :** రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశం రెండు దేశాలతో యుద్ధానికి సిద్ధంగా ఉందంటూ ప్రకటించారు. తూర్పు సరిహద్దులోని భారత్ పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామం టూ ప్రకటించారు.ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. తూర్పు (భారతదేశం), పశ్చిమ సరిహద్దు (అఫ్ఘానిస్థాన్) దేశాలను రెండింటినీ ఎదుర్కోవడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాం. ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పేలుడు ఘటన వేళ ఖవాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.కాగా,పాక్‌లో రెండు రోజుల క్రితం ఆత్మాహుతి దాడి ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌లోని ఓ కోర్టు ఆవర ణలో కారులో బాంబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. 36 మం ది గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి బాంబు దాడికి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ బాధ్యత వహిం చింది. అయితే, ఈ దాడి విషయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. భారత్‌ను దోషిగా చూపే ప్రయత్నం చేశారు.న్యూఢిల్లీ మద్దతు గ్రూపుల ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు.

# బిహార్‌లో ఓటింగ్ 5 శాతం పెరిగిన ప్రతిసారీ అధికార మార్పిడి



**బిహార్:** యావత్తు దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది ఎవరో? ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో? అనేది కొద్ది గంటల్లో తేలిపోనుంది. నవంబరు 11న రెండో దశ పోలింగ్ ముగిసిన తర్వాత వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయే అధికారం నిలబెట్టుకోబోతోందని ఢంకా బజాయి ంచాయి. ఓ సర్వే అయితే ఏకంగా 150 నుంచి 170 సీట్లలో విజయం సాధి స్తుందని అంచనా వేసింది. అయితే, బిహార్ రాష్ట్ర ఎన్నికలో చరిత్రలోనే తొలిసారి రికార్డుస్థాయి ఓటింగ్ నమోదు కావడంతో అధికార కూటమిలో గుబులు రేపుతోంది. గతంలో ఓటింగ్ శాతం ఐదుకు మించి పెరిగినప్పుడల్లా ప్రభుత్వాలు మారడమే ఇందుకు కారణం. బిహార్‌లో మొత్తం 66.91 శాతం ఓటింగ్ నమోదయ్యింది. నవంబరు 6న జరిగిన తొలి దశలో 65.08 శాతం పోలింగ్ నమోదైతే. రెండో దశలో దానిని మించి 68.76 శాతం మంది ఓటేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 57.29 శాతంతో పోల్చితే ఇది 9.62 శాతం అధికం.గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాగే ఓటింగ్ ఐదు శాతానికి మించి పెరిగిన మూడు సందర్భాల్లోనూ ప్రభుత్వాలు మారిపోయిన చరిత్ర ఉంది. తొలిసారి 1967 ఎన్నికల్లో అంతకు ముందు 1962లో నమోదయిన 44.5 శాతం కంటే 7 శాతం అధికంగా పోలింగ్ నమోదుకావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కో ల్పోయింది. ఏడాది కాంగ్రేస్సేత పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి.

# అఫ్ఘాన్‌లో మరోసారి భూకంపం



**అఫ్ఘానిస్థాన్:** అఫ్ఘానిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. తాజాగా మరోసారి అక్కడ భూమి కంపించింది. గురువారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 140 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. కాగా, అఫ్ఘాన్‌లో పది రోజుల్లో భూకంపం సంభవించడం ఇది మూడోసారి కావడం గమనార్హం.కాగా, ఈ నెల 4వ తేదీన అఫ్ఘాన్‌ను అత్యంత శక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. 6.3తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం ధాటికి 27 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 1,000 మంది గాయపడ్డారు. ఈ విపత్తులో దేశంలోనే అత్యంత అందమైన మసీదుల్లో ఒకటి దెబ్బతిన్నట్లు తాలిబన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ అమర్ తెలిపారు.

# అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడికి 9 సంస్థలు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట కారు పేలుడు కేసు దర్యాప్తు అల్ ఫలాహ్ యూనివర్సిటీచుట్టూ తిరుగుతున్నది. ఈ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు 9 సంస్థలను నిర్వహించాడు. రూ.7.5 కోట్ల మోసం కేసులో అరెస్టైన ఆయన జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ట్రస్టీ జావేద్ అహ్మద్ సిద్ధిఖీ ఈ యూనివర్సిటీకి నిధులు సమకూర్చాడు. ఈ నేపథ్యంలో ఈ నిధులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్నది.కాగా, మధ్యప్రదేశ్‌కు చెందిన జావేద్ అహ్మద్ సిద్ధిఖీకి విస్తారమైన కార్పొరేట్ నెట్‌వర్క్ ఉన్నది. ఢిల్లీలోని జామియా నగర్‌లో అల్ ఫలాహ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఉన్న అల్ ఫలాహ్ హౌస్ చిరునామాతో విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్థిక సేవలు, ఇంధన రంగాలకు చెందిన 9 కంపెనీలున్నాయి. మొదటి కంపెనీ అల్ ఫలాహ్ ఇన్వెస్ట్‌మెంట్ 1992లో ప్రారంభమైంది. అల్ ఫలాహ్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ ఎడ్యుకేషన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంజేహెచ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, టార్బియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థలను సిద్ధిఖీ నిర్వహించాడు.

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం !



భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు  ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్– ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్–ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు.

# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

## విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17

## ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన

**న్యూఢిల్లీ,నవంబర్13:** ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ  పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్టాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్థాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్థాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷–లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.



దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్–ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷–లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ఎ÷–లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

# పేలిన కారులో ఉన్నది ఉమర్ నబీయే

- డీఎన్‌ఏతో పోల్చి చూసి గుర్తింపు
- పేలుడుకు ముందు అక్కడే తచ్చాడినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్13:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్‌ఏ  సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు.గత సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్‌ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్‌ఏను ఆమె డీఎన్‌ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్‌ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఏడాది జనవరిలో ఎర్ర కోట వద్ద డాక్టర్ ముజమ్మిల్ పలుసార్లు రెక్కీ నిర్వహించినట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడు ఎర్ర కోటపై దాడి చేసేందుకు భారీ కుట్ర జరిగిందని, అందులో భాగంగానే ఈ రెక్కీ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఆ సమయంలో అక్కడ పటిష్టమైన పోలీసు పెట్రోలింగ్ ఉండడంతో వారి కుట్ర భగ్నమైందని చెప్పారు. ÷ూబ్రీ మసీదు కూల్చివేత జరిగిన డిసెంబర్ 6న భారీ పేలుడుకు రెడ్ ఫోర్ట్ సమీపంలో పేలుడుకు గురైన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ నబీ కుట్ర పన్నినట్లు బుధవారం అధికార వర్గాలు వెల్లడించాయి. అంతర్రాష్ట్ర వైట్ కాలర్ జైషే మొహమ్మద్ ఉగ్ర మాడ్యుల్‌తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణపై అరెస్టయిన 8 మందిని పోలీసులు ప్రశ్నించగా ఈ సంచలన వివరాలు వెల్లడైనట్లు ఆ వర్గాలు చెప్పాయి. ఢిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. ఫరీదాబాద్ పరిధిలోని ధౌజ్ గ్రామంలో 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సంస్థ హర్యానా రాజధానికి కేవలం 30 కి.మీ దూరంలోనే ఉంది. వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్‌కు, రాడికలైజ్డ్ నిపుణుల బృందం తలపెట్టిన ఒక మారణహోమానికి కేంద్ర బిందువుగా మారింది. పోలీసులు, ఇతర దర్యాప్తు బృందాలు పలువురు సిబ్బందిని ప్రశ్నించారు. డాక్టర్ ఉమర్ కాకుండా, ఉగ్ర దాడికి సహకరించారని అనుమానిస్తున్న, జైషే మహ్మద్‌తో సంబంధం ఉన్న అతని ఇద్దరు సహాయకులు డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహిన్ షాహిద్‌లు కూడా ఇదే విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. డాక్టర్ షకీల్‌ను అరెస్ట్ చేయడంతో తనను కూడా అరెస్ట్ చేస్తారన్న భయంతో ఉమర్ సోమవారం కారు బాంబు పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తు న్నారు. డాక్టర్ షాహిన్ కారు నుంచి రైఫిళ్లు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆరుగురిని యూనివర్సిటీ నుంచి అరెస్ట్ చేశారు. పేలుడు అనంతరం మరో డాక్టర్ నిసర్–ఉల్–హసన్ పరారీలో ఉన్నాడు. హసన్ ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. దేశ ద్రోహ కార్యకలాపాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై ఆయనను శ్రీ మహారాజ హరి సింగ్ హాస్పిటల్ నుంచి జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ విధుల నుంచి తొలగించారు.



# బ్లాస్ట్‌కు ముందు మసీదుకు వెళ్లిన ఉమర్

- సిసి టివి కెమెరాల్లో దృశ్యాలు నమోదు



**న్యూఢిల్లీ,నవంబర్13:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బ్లాస్ట్‌కు ముందు డాక్టర్ ఉమర్ నబీ ఓల్డ్ ఢిల్లీలోని ఓ మసీదును సందర్శించారు. తుర్క్‌మాన్‌గేట్ ఎదురుగా ఉన్న రాంలీలా మైదాన్  సమీపంలోని  మసీదునుంచి ఉమర్ బయటకు వస్తున్న దృష్యాలు అక్కడే ఉన్న నిఘా కెమెరాలో నిక్షిప్తమై ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో అతడు మసీదును సందర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 10 నిమిషాలపాటూ అక్కడే ఉన్నాడు. ఆ తర్వాత ఎర్రకోటవైపు వెళ్లినట్లుగా సమాచారం. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్‌ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్‌ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు.

# కింగ్ మేకర్స్ వెనుక 'క్వీన్స్

ఐపీఎల్.. యువ ఆటగాళ్ల భవిష్యత్తుకు సరైన వేదిక. సీనియర్ల ఫిట్‌నెస్‌కు ఓ ప్రాక్టీస్ మ్యాచ్. అభిమానులకు పండగ. అయితే.. తమ ఫ్రాంచైజీలను గెలిపించడానికి యజమానులు పడే కష్టం కూడా మరో ఎత్తు. తెర వెనుక జరిగే ఈ ప్రక్రియ వెనుక మహిళల సహకారమే ఎంతో ఉంది. అదెలాగంటారా..? ఐపీఎల్‌లోని అనేక ఫ్రాంచైజీలను సమర్థవంతంగా నిర్వహిస్తుంది మహిళలే. అయితే ఈ సందర్భంగా ఐదుగురు పవర్‌ఫుల్ మహిళా ఓనర్ల గురించి తెలుసుకుందాం.



**నీతా అంబానీ..**

రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ ముంబై ఇండియన్స్ జట్టుకు యజమానిగా ఉన్నారు. ఐపీఎల్ లీగ్ ప్రారంభం నుంచే ఆమెకు ఈ జట్టుతో అనుబంధం ఉంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్లలో ఎంఐ ఒకటి. ఇప్పటివరకు ఆ జట్టు ఐదుసార్లు (2013, 2015, 2017, 2019, 2020) ఛాంపియన్‌గా నిలిచింది.

**కావ్య మారన్..**

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కావ్య మారన్ సీఈవోగా ఉన్నారు. సన్‌గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్, సన్‌టీవీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కావేరి కళానిధి ముద్దుల తనయే కావ్య. కావ్యకు స్పోర్ట్స్ అంటే ఆసక్తి ఎక్కువ. ఈ క్రమంలో తమ గ్రూప్‌నకు చెందిన సన్‌రైజర్స్ హైదరాబాద జట్టులో కీలకపాత్ర పోషించింది. ఆ ఆసక్తితోనే 2018లో ఫ్రాంచైజీ సీఈవోగా బాధ్యతలు చేపట్టింది. అంతేకాకుండా సహ యజమానిగా ఆ జట్టులో సమూల మార్పులు చేసింది. గ్రౌండ్‌లో మ్యాచ్ జరిగేటప్పుడు తన హావభావాలతో వైరల్ అవుతూ ఉంటుంది.

**ప్రీతి జింటా..**

బాలీవుడ్‌లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి ప్రీతీ జింటా ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుకు సహ యజమానిగా ఉన్నారు. ఆ జట్టు ఖాతాలో ఇప్పటి వరకు ఒక్క ట్రోఫీ కూడా పడలేదు. కానీ ప్రీతీ నిరంతరం దాని కోసం శ్రమిస్తూ ఉంటారు. అమెరికాలో నివసిస్తున్నప్పటికీ ఐపీఎల్ కోసం తిరిగి ఇండియాకి రానున్నారు.

**జూహీ చావ్లా..**

ఈమె కోల్‌కతా నైట్‌రైడర్స్‌జట్టుకు సహ యజమానిగా ఉన్నారు. ప్రారంభ సీజన్లలో కేకేఆర్ నలుపు రంగు జెర్సీలో ఆడేది. అది అశుభంగా భావించి జెర్సీ మార్పునకు చావ్లా ఎంతో కృషి చేశారు. ఆమె కారణంగా జెర్సీ రంగు మారింది. ఆ తర్వాతే కేకేఆర్ మూడుసార్లు టైటిల్ అందుకుంది.

**రూపా గురునాథ్..**

చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ లిమిటెడ్ చేతిలో ఉంది. రూపా గురునాథన్ దీనికి డైరెక్టర్. ఎం.ఎస్. ధోని, స్టీఫెన్ ఫ్లెమింగ్ ఉన్నప్పటికీ.. రూపా తెర వెనుక ఉండి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆమె తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. ఆమె హయాంలో జట్టు రెండుసార్లు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది.


# వరల్డ్ కప్ ఆడాలంటే అలా చేయాల్సిందే



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు దేశీయ క్రికెట్ ఆడాలని ఆదేశాలు జారీ చేసింది. వన్డే ఫార్మాట్ కోసం టీమిండియాలో చోటు సంపాదించాలంటే, వారు దేశీయ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాలని బోర్డు స్పష్టం చేసింది. ఈ ఆదేశం తర్వాత బీసీసీఐ సూచన మేరకు రోహిత్ శర్మ ఈ టోర్నమెంట్‌లో ఆడటానికి అంగీకరించాడని, ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్?కు కూడా తెలియజేశాడని ఒక నివేదిక పేర్కొంది. అయితే ఇప్పుడు ఎంసీఏ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం.. రోహిత్ శర్మ తమకు ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందలేదని వెల్లడైంది.కొద్ది రోజుల క్రితం ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్?తో భారత జట్టులోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ దృష్టి 2027 వరల్డ్ కప్ పై ఉంది. దీని గురించి అతను గతంలో అనేకసార్లు మాట్లాడాడు. అయితే రోహిత్ వయస్సు పెరుగుతున్నందున, ఇటీవలి కాలంలో అతని ప్రదర్శన అంత గొప్పగా లేనందున బీసీసీఐ, ప్రస్తుత టీమ్ మేనేజ్‌మెంట్ దీనిపై అంతగా నమ్మకంగా లేవు. కానీ, ఆస్ట్రేలియా పర్యటనలో ఒక సెంచరీతో సహా అత్యధిక పరుగులు సాధించి, తాను ఇంకా పూర్తి ఫామ్‌లో ఉన్నానని రోహిత్ నిరూపించుకున్నాడు.అయినప్పటికీ బీసీసీఐ రోహిత్, విరాట్‌లకు మ్యాచ్ ఫిట్‌గా ఉండటానికి దేశీయ క్రికెట్ ఆడాలని క్లియర్ మెసేజ్ పంపింది. దీనిని దృష్టిలో ఉంచుకొని, రోహిత్ ఎంసీఏకు తాను విజయ్ హజారే ట్రోఫీకి అందుబాటులో ఉంటానని చెప్పాడని ఒక నివేదిక పేర్కొంది. అయితే ఇప్పుడు ఎంసీఏ చీఫ్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించాడు. పాటిల్ మాట్లాడుతూ..''నాకు ఇంకా రోహిత్ శర్మ నుంచి ఎటువంటి మెసేజ్ రాలేదు. ఒకవేళ అతను ముంబై తరపున ఆడితే, అది మాకు చాలా మంచిది. యువ ఆటగాళ్లకు కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. బీసీసీఐ, అజిత్ అగార్కర్, గౌతమ్ గంభీర్ లు తీసుకున్న ఈ నిర్ణయం చాలా మంచిది'' అని అన్నారు.రోహిత్ శర్మ విజయ్ హజారే ట్రోఫీలో ఆడతాడా లేదా అనే విషయం రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. ఈ టోర్నమెంట్ డిసెంబర్ 24 నుంచి జనవరి 11, 2026 వరకు జరగనుంది. కాబట్టి, నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే భారత్–సౌతాఫ్రికా వన్డే సిరీస్‌పై దీని ప్రభావం ఉండకూడదు. అయితే, ఈ వన్డే సిరీస్‌కు సరిగ్గా ముందు, నవంబర్ 26 నుంచి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఇప్పుడు ఈ రెండు దిగ్గజాలు వన్డే సిరీస్ సెలక్షన్ కోసం ఈ టోర్న మెంట్‌లో కూడా ఆడాల్సి వస్తుందా అనేది ప్రస్తుతానికి స్పష్టంగా లేదు

# మరో రికార్డుపై కన్నేసిన కేఎల్ రాహుల్

నవంబర్ 14 నుంచి టీమిండియా–సౌతాఫ్రికా మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుండగా.. రెండో మ్యాచ్‌కు గువాహటి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కీలక మైలురాయికి చేరువలో ఉన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 4వేల పరుగుల మైలురాయికి కేవలం 15 పరుగులు మాత్రమే కావాల్సి ఉంది. కాబట్టి సౌతాఫ్రికాతో తొలి టెస్టులో కేఎల్ ఆ రికార్డును సాధించే అవకాశం ఉంది.తుది జట్టులో ఉంటాడా సౌతాఫ్రికాతో టెస్టులో టీమిండియా తుది జట్టుపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే ధ్రువ్ జురెల్‌ను జట్టులోకి తీసుకుని.. స్టార్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిని పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. కాగా భారత్–సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు రాహుల్ 65 టెస్టులు ఆడి 3,985 పరుగులు సాధించాడు. ఇక 15 పరుగులు చేస్తే, 4వేల పరుగుల మైలురాయిని అందుకుంటాడు. ఇది జరిగితే ఈ ఫీట్ అందుకున్న 18వ భారత బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలుస్తాడు.అదే ఫామ్ ఆస్ట్రేలియాపై 2–1 తేడాతో టీ20 సిరీస్ గెలిచిన టీమిండియా జోష్‌లో ఉంది. గత టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్‌పై విజయం సాధించిన ఈ జట్టు ఈ సారి కూడా అదే ఫామ్ కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే డిఫెండింగ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ అయిన సౌతాఫ్రికా జట్టును కూడా అంత తేలికగా తీసుకోవడానికి లేదు. అదే కాకుండా.. గత 15 ఏళ్లుగా భారత గడ్డపై ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవని సఫారీ సేన.. ఈసారి సిరీస్ పట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరి కేఎల్ రాహుల్ తన అద్భుత ఫామ్‌తో భారత్‌కు బలమైన ఆరంభం అందిస్తాడో.. లేదో? చూడాల్సి ఉంది.



# సిమెంట్‌కు పెరగనున్న డిమాండ్

**– వచ్చే మూడేండ్లలో మరో 170 మిలియన్ టన్నుల ఉత్పత్తి**




దేశవ్యాప్తంగా సిమెంట్‌కు ఎనలేని డిమాండ్ నెలకొంటున్నది. దీంతో సిమెంట్ తయారీ సంస్థలు తమ ప్లాంట్ల సామర్థ్యాన్ని భారీగా పెంచుకుంటున్నాయి. వచ్చే మూడేండ్లకాలంలో భారత్‌లో మరో 160–170 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తికానున్నదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో వ్యాపార విస్తరణ కోసం ఆయా సంస్థలు రూ. 1.2 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టే అవకాశాలున్నాయని పేర్కొంది. గడిచిన మూడేండ్లలో 95 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి జతైంది. భవిష్యత్తులో సిమెంట్‌కు డిమాండ్ అధికంగా ఉండనున్నట్టు అంచనాలు వెల్లడికావడంతో తయారీ సంస్థలు తమ సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవడానికి సిద్ధమయ్యాయి.ప్రస్తుతం సిమెంట్ తయారీ సంస్థల రుణాలు తగ్గుముఖం పట్టాయని, అలాగే ఎబిటా కూడా స్థిరంగా ఉన్నదని నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న సిమెంట్‌లో 17 కంపెనీల వాటా 85 శాతంగా ఉన్నదని, ఆయా సంస్థలు మార్చి 31, 2025 నాటికి 668 మిలియన్ టన్నులు సామర్థ్యం కలిగివున్నాయి. దేశీయ సిమెంట్ సంస్థలు ఏకీకరణ దిశగా అడుగులు వేస్తున్నాయని, దీంట్లోభాగంగా అతిపెద్ద ఐదు సిమెంట్ తయారీ సంస్థలు..చిన్న కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయని పేర్కొంది. గతమూడేండ్లుగా సిమెంట్‌కు అధికంగా డిమాండ్ నెలకొన్నదని, ప్రైవేట్–ప్రభుత్వ రంగాలు మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడంతో సరాసరి 9.5 శాతం వృద్ధిని సాధించిందని తెలిపింది.

# ఆ రాశులవారికి వ్యాపారమే బెస్ట్



ఈ రోజుల్లో, ఉద్యోగానికి వెళ్ళే చాలా మంది, ఒక చిన్న సందిగ్ధత ఎదురైనప్పుడు, ఏదైనా చిన్న వ్యాపారం లేదా వ్యాపారం చేసి ప్రశాంతంగా ఉండాలని ఆలోచిస్తారు. అలా ఆలోచించే ప్రతి ఒక్కరికీ వారు కోరుకున్న విజయం లభించదు. ఏ రాశుల వారు వ్యాపారం లేదా వాణిజ్యంలో విజయం సాధించే అవకాశం ఎక్కువగా ఉందో తెలుసుకుందాం?షం: మేష రాశిలో జన్మించిన వ్యక్తులు గొప్ప నాయకులుగా ఎదగగలరు. వారు ధైర్యవంతులు, శక్తివంతమైన వ్యక్తులు, ఏ సవాలునైనా అధిగమించగల సామర్థ్యం కలిగి ఉంటారు. వారికి పోటీ స్వభావం ఉంటుంది. అందువల్ల, వారు తమ మాటను వెనక్కి తీసుకోరు. వారు ప్రతిదానిలో ప్రమాదాన్ని గ్రహించి నిర్ణయాలు తీసుకుంటారు. కాబట్టి, వారి నిర్ణయాలు సరైనవి. వారు భవిష్యత్తు కోసం ఒక దృష్టితో వ్యవహరిస్తారు. సాధారణంగా, మేష రాశి వారికి చాలా శక్తి, ధైర్యం ఉంటుంది. కాబట్టి వారు తమ నిర్ణయాలను నిర్ణయాత్మకంగా అమలు చేసి విజయం సాధించగలరు . ఈ లక్షణం కార్పొరేట్ ప్రపంచంలో నాయకత్వానికి సరైనది. వారితో సమస్య కోపం, భావోద్వేగం. ఇది వారి ప్రతిష్టను దెబ్బతీస్తుంది. కాబట్టి ప్రశాంతంగా వ్యవహరించడం అవసరం.మేషం: మేష రాశిలో జన్మించిన వ్యక్తులు గొప్ప నాయకులుగా ఎదగగలరు. వారు ధైర్యవంతులు, శక్తివంతమైన వ్యక్తులు, ఏ సవాలునైనా అధిగమించగల సామర్థ్యం కలిగి ఉంటారు. వారికి పోటీ స్వభావం ఉంటుంది. అందువల్ల, వారు తమ మాటను వెనక్కి తీసుకోరు. వారు ప్రతిదానిలో ప్రమాదాన్ని గ్రహించి నిర్ణయాలు తీసుకుంటారు. కాబట్టి, వారి నిర్ణయాలు సరైనవి. వారు భవిష్యత్తు కోసం ఒక దృష్టితో వ్యవహరిస్తారు. సాధారణంగా, మేష రాశి వారికి చాలా శక్తి, ధైర్యం ఉంటుంది. కాబట్టి వారు తమ నిర్ణయాలను నిర్ణయాత్మకంగా అమలు చేసి విజయం సాధించగలరు . ఈ లక్షణం కార్పొరేట్ ప్రపంచంలో నాయకత్వానికి సరైనది. వారితో సమస్య కోపం, భావోద్వేగం. ఇది వారి ప్రతిష్టను దెబ్బతీస్తుంది. కాబట్టి ప్రశాంతంగా వ్యవహరించడం అవసరం.సింహం: సింహరాశిలో జన్మించిన వ్యక్తులు ఆకర్షణీయమై నవారు. సృజనాత్మకంగా ఉంటారు. వారికి ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువగా ఉంటుంది. సింహరాశి వారు ఎల్లప్పుడూ అందరి దృష్టి కేంద్రంగా ఉండాలని, తమపై వెలుగును ప్రకాశింపజేయాలని కోరుకుంటారు. వారి అద్భుతమైన వ్యక్తిత్వం కారణంగా వారు వ్యవస్థాపకుడికి ఉండే అన్ని లక్షణాలను కలిగి ఉంటారు. ఇతరులకు స్ఫూర్తినివ్వగలరు. వారు వ్యాపారం లేదా సంస్థకు నాయకత్వం వహించగలరు. విజయం సాధించడానికి కృషి చేయగలరు. ఇతరులు వారి మాటలకు విలువ ఇస్తారుసింహం: సింహరాశిలో జన్మించిన వ్యక్తులు ఆకర్షణీయమైనవారు. సృజనాత్మకంగా ఉంటారు. వారికి ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువగా ఉంటుంది. సింహరాశి వారు ఎల్లప్పుడూ అందరి దృష్టి కేంద్రంగా ఉండాలని, తమపై వెలుగును ప్రకాశింపజేయాలని కోరుకుంటారు. వారి అద్భుతమైన వ్యక్తిత్వం కారణంగా వారు వ్యవస్థాపకుడికి ఉండే అన్ని లక్షణాలను కలిగి ఉంటారు. ఇతరులకు స్ఫూర్తినివ్వగలరు. వారు వ్యాపారం లేదా సంస్థకు నాయకత్వం వహించగలరు. విజయం సాధించడానికి కృషి చేయగలరు. ఇతరులు వారి మాటలకు విలువ ఇస్తారు.కన్య రాశి: కన్య రాశివారు విశ్లేషణాత్మక, కార్యాచరణ ఆధారిత వ్యక్తులు. వారు తెలివైనవారు. ప్రతి పనిని కొత్త మార్గంలో చేస్తారు. ఇది వారు ఎంచుకున్న వృత్తిలో అసాధారణంగా విజయం సాధిస్తుంది. ప్రతిభ మాత్రమే కాదు, అద్భుతమైన క్రమశిక్షణ పనిలో వారి ప్రతిభను అమలు చేయడానికి వారికి సహాయపడుతుంది. ఇది సంక్లిష్టమైన పనులలో సహాయపడుత ుంది. కన్య రాశి వారు ఆలోచించగలరు, ప్రణాళిక వేయగలరు, చర్య తీసుకోగలరు, తద్వారా వారు తమ వ్యాపారాన్ని బాగా నిర్వహించగలరు. దానిని విస్తరించగలరు.కన్య రాశి: కన్య రాశివారు విశ్లేషణాత్మక, కార్యాచరణ ఆధారిత వ్యక్తులు. వారు తెలివైనవారు. ప్రతి పనిని కొత్త మార్గంలో చేస్తారు. ఇది వారు ఎంచుకున్న వృత్తిలో అసాధారణంగా విజయం సాధిస్తుంది. ప్రతిభ మాత్రమే కాదు, అద్భుతమైన క్రమశిక్షణ పనిలో వారి ప్రతిభను అమలు చేయడానికి వారికి సహాయపడుతుంది. ఇది సంక్లిష్టమైన పనులలో సహాయపడుతుంది. కన్య రాశి వారు ఆలోచించగలరు, ప్రణాళిక వేయగలరు, చర్య తీసుకోగలరు, తద్వారా వారు తమ వ్యాపారాన్ని బాగా నిర్వహించగలరు. దానిని విస్తరించగలరు.మకరం: మకర రాశి వారు సహజంగా కష్టపడి పనిచేసేవారు. వారు చేపట్టిన పనిని పూర్తి చేయకుండా వదిలివేయరు. అందువల్ల, వారు సహజంగానే విజయం వైపు పయనిస్తారు. వారు విజయం కోసం ప్రణాళికలు వేస్తారు. దానిలో ఏదైనా సమస్య లేదా కష్టం ఉంటే, వారు అనుభవజ్ఞులైన వ్యక్తుల నుండి సలహా అడగడానికి వెనుకాడరు. అందువల్ల, వారు తమ వృత్తి, వ్యాపారంలో విజయం సాధిస్తారు . వారు వ్యాపార కార్యకలాపాలలో అద్భుతంగా ఉంటారు. సమస్యలకు భయపడరు. దృఢ సంకల్పంతో పోరాడుతారు. అందువల్ల,

# ఇప్పుడున్న పరిస్థితుల్లో హోమ్ లోన్ తీసుకొని ఇల్లు కొనాలంటే ఎంత జీతం ఉండాలి




చాలా మంది హోమ్ లోన్ తీసుకొని ఇల్లు కొనాలని ప్లాన్ చేస్తుంటారు. మరి ఆ ప్లాన్ సరైందేనా? అలా ఇల్లు కొంటే మనకు లాభమా? నష్టమా అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. చాలా మంది తమ గ్రామాల నుండి బయటకు వెళ్లి పెద్ద నగరాల్లో పనిచేస్తున్నారు. పెద్ద నగరాల్లో పనిచేయడం వల్ల, చాలా మంది అద్దె ఇళ్లలో నివసిస్తున్నారు. ఉద్యోగం వచ్చిన తర్వాతే ప్రజలు ఇల్లు కొనాలని ఆలోచిస్తారు. ఈ రోజుల్లో ఆస్తి ధరలు విపరీతంగా పెరిగాయి. అటువంటి పరిస్థితిలో ప్రజలు తమ సొంత ఇల్లు కొనడం చాలా కష్టంగా మారింది. అటువంటి పరిస్థితిలో చాలా మంది బ్యాంకు నుండి గృహ రుణం తీసుకొని సొంత ఇల్లు కొనాలని ఆలోచిస్తారు, ఆ తర్వాత వారు ప్రతి నెలా %జువీ×% ద్వారా తమ ఇంటి ఖర్చును చెల్లిస్తారు.మీరు కూడా ఉద్యోగం చేస్తూ బ్యాంకు నుండి గృహ రుణం తీసుకొని మీ స్వంత ఇల్లు కొనాలని ఆలోచిస్తుంటే కొన్ని విషయాలు తెలుసుకోండి. మీ జీతం ఎక్కువగా ఉండి, మీ నెలవారీ ఖర్చులు, బీమా, పొదుపులతో పాటు ఖర్చులను సులభంగా భరించగలిగితే, మీరు గృహ రుణంపై ఇల్లు కొనవచ్చు. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, మీ నెలవారీ మీ నెలవారీ జీతంలో 20 నుండి 25 శాతానికి మించకూడదు, అంటే మీ జీతం రూ. 1 లక్ష అయితే, మీ రూ. 25,000 కంటే ఎక్కువ ఉండకూడదు.మీ జీతంలో 25 శాతం కంటే ఎక్కువ మీకు ఆర్థిక ఇబ్బందులను కలిగిస్తాయి. మీ ఖర్చులను తీర్చడం కూడా మీకు కష్టంగా అనిపించవచ్చు. మీ జీతం రూ.లక్ష కంటే తక్కువ ఉంటే, తక్కువ ఉన్న తక్కువ బడ్జెట్ ఇంటి కోసం వెతకాలి.ఇల్లు కొనాలి?మీ జీతం రూ.లక్ష అయితే మీరు రూ. 30 నుండి 35 లక్షల విలువైన ఇల్లు కొనుగోలు చేయవచ్చు. మీ జీతం రూ. 1.50 లక్షలు అయితే మీరు రూ. 50 లక్షల వరకు విలువైన ఇల్లు కొనుగోలు చేయవచ్చు. మీ మీ జీతంలో 25 శాతానికి మించకూడదని గుర్తుంచుకోండి.

# భారీగా పెరిగిన గోల్డ్, సిల్వర్ రేట్లు



నేటి మార్కెట్లో పసిడి ధరలు మరోసారి భారీ పెరుగుదలను నమోదు చేశాయి. ఈరోజు ఉదయం 9 గంటల తర్వాత పుత్తడి రేటు భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 2,290 పెరిగి రూ. 1,27,800లకు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల పసిడి రూ. 2,100 ఎగబాకి రూ. 1,17,150గా నమోదైంది.అయితే.. ఇటీవల ధరలు బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1,27,950కి చేరగా.. 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 1,17,300కి ఎగబాకింది.అటు వెండి రేట్లు కూడా భారీ పెరుగుదలను నమోదు చేశాయి. హైదరాబాద్‌లో కిలో సిల్వర్ రేటురూ. 9000 పెరిగి.. రూ. 1,82,000లకు చేరింది.

# ప్రతి ఒక్కరి లైఫ్‌లో విజయ్ దేవరకొండ ఉండటం బ్లెస్సింగ్



రష్మిక మందన్నా నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం (నవంబర్ 11) సినిమా సక్సెస్ ఈవెంట్ నిర్వహించారు. టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ. 'బయట ఉన్న భూమా, దుర్గ, అమ్మలు అందరికీ బిగ్ హగ్.. భూమా లైఫ్‌లో కొన్ని సంఘటనలు జరిగాయి. జరిగేటప్పుడు ఇది నా మిస్టేక్ అనిపించేది. ఈ స్క్రిప్ట్ చదివినపుడు అబ్బాయి అయ్యుండి అమ్మాయిల మనసు ఎలా తెలుసుకున్నారు అనిపించేది రాహుల్ గురించి. ఒక సైడ్‌లో ఆనందంగా ఉన్నా.. మరో సైడ్‌లో బాధ అనిపిస్తుంది.. ఇంత బాధ ఎలా బయటికి తీయొచ్చనేది నాకు అర్థం అవ్వట్లేదు. ఆడియన్స్‌కు థ్యాంక్యూ. ఫస్ట్ టైమ్ డైరెక్టర్‌కు సరెండర్ అయిపోయి నటించాను. దీక్షిత్ లాంటి అబ్బాయి అమ్మాయిలం దరికీ కావాలి. రాహుల్ థ్యాంక్యూ.. విజయ్ మొదట్నుంచీ నా లైఫ్ లో పార్ట్ అయ్యావ్. ప్రతీ ఒక్కరి లైఫ్‌లో విజయ్ దేవరకొండ ఉండటం బ్లెస్సింగ్ లాంటిది' అని రష్మిక చెప్పుకొచ్చింది.అనంతరం విజయ్ దేవం`కొండ మాట్లాడుతూ.. 'ఈ రోజే (నవంబర్ 12) మధ్యాహ్నం సినిమా చూసా. చాలా చోట్ల కన్నీరు ఆపుకున్నా.. లోపల మనసు బరువెక్కి పోయింది. ఈ మధ్య కాలంలో నేను చూసిన బెస్ట్ ఫిల్మ్స్‌లో ఇదొకటి. చా లా మంది స్టోరీస్ విన్న తర్వాత బాధ అనిపించింది. రిలేషన్ షిప్ అంటే ఫ్రెండ్ లాగా ఉండాలి.. లైఫ్ అంతా ఉండేలా ఉండాలి.. హై, లో లో మీతో కలిసి ఉండేలా ఉండాలి. నీ పార్ట్‌నర్ నిన్ను పట్టించుకోవట్లేదంటే రెస్పెక్ట్ చేయట్లేదని.. అప్పుడు మీరే నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి సినిమా ఈ నెంబర్స్ చేయడం చాలా ఇంపార్టెంట్. చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది ఈ చిత్రం. గర్ల్ ఫ్రెండ్ సినిమాకు పని చేసిన వాళ్లంతా లైఫ్‌లో ఓ పర్పస్ ఫుల్ ఫిల్ చేసారు. రాహుల్ రవీంద్రన్‌ను రష్మిక ఎంత రెస్పెక్ట్ చేస్తుందో నాకు తెలుసు. ఆయన గురించి నాకు చెప్పిన వాళ్లంతా ఎంతో గొప్పగా మాట్లాడారు. అందరూ లవ్ చేస్తారు రాహుల్‌ను. దీక్షిత్ చాలా మంచి పర్ఫార్మెన్స్ ఇచ్చావ్.. ఐ హేట్ యు అంటే నువ్వు గెలిచినట్లే. రష్మికను గీతా గోవిందం అప్పట్నుంచి చూస్తున్నా.. నిజంగా భూమా దేవియే.. సెట్ మీద అంతా హ్యాపీగా ఉండాలని చూస్తుంటుంది.. పక్క వాళ్ల హ్యాపీనెస్ కోసం చూస్తుంది. పీక్ కెరీర్‌లో ఇలాంటి స్క్రిప్ట్ సెలెక్ట్ చేసుకోవడం ఆమె ఏంటో చూపిస్తుంది. రష్మిక నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంటుంది నాకు.'నన్ను ఎవడైనా గెలికితే రివర్స్‌లో వెళ్తా.. రష్మిక మాత్రం కైండ్‌గా ఉంటుంది.. తన పని తను చేసుకుంటుంది.. ఒకరోజు ప్రపంచం ఏంటో నన్ను చూస్తుంది అని నమ్ముతుంది.. అదే జరిగిందని నమ్ముతున్నా. అందరం తప్పులు చేస్తాం. నేను కూడా తప్పులు చేస్తాం. పార్ట్‌నర్‌ను ప్రొటెక్ట్ చేసుకోవాలి.. అది కంట్రోలింగ్ అవ్వొద్దు.. వాళ్ల డ్రీమ్స్, హ్యాపీనెస్ ప్రొటెక్ట్ చేయాలి.. ఇద్దరూ కలిసి ఎదగాలి అనేదాంట్లో పొసెసివ్ ఉండాలి. చావు పుట్టుక తప్ప మిగిలిన దాంట్లో అన్నింట్లోనూ మనకు ఛాయిస్ ఉంటుంది. చిన్న లైఫ్ మనది.. హ్యాపీగా ఉండాలి కానీ కాంప్లికేటెడ్‌గా ఉండొద్దు' అని చెప్పుకొచ్చారు విజయ్.

# దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు

సినీరంగంలో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఒకటి రెండు చిత్రాలతోనే స్టార్ ఇమేజ్ సంపాదించుకున్న తారలు.. ఆ తర్వాత అవకాశాలు తగ్గిపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యారు. అలాంటి వారిలో ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ ఒకరు. వైవిధ్య మైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అల రిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అందులో ఆదా శర్మ ఒకరు. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో నటించి మెప్పించిం ది. ఇప్పుడు ఎక్కువగా హిందీలోనే సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ ది కేరళ స్టోరీ. 2023లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది.ఈ మూవీ సినీ, రాజకీయ రంగాల్లో అప్పట్లో చర్చనీయాంశం



గా మారింది. ముఖ్యంగా విడుదలకు ముందే ఈ సినిమా వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ సినిమా విడుదల సమయంలో దేశంలో సగం మంది తనను చంపాలనుకున్నారని ఆదా శర్మ వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్ కు మరింత విలువ పెరుగుతుందని.. 1920 సినిమాతో తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టానని అన్నారు. ఫస్ట్ సినిమానే పెద్ద సాహసోపేతమని.. ది కేరళ స్టోరీ విడుదలయ్యే వరకూ తనకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడూ వస్తుందా అని ఎదురుచూసినట్లు తెలిపింది.ది కేరళ స్టోరీ, బస్తర్ ది నక్సల్ స్టోరీ సినిమాలు విడుదలైనప్పుడు బెదరింపులు ఎదుర్కొన్నానని.. ఆ సమయంలో దేశంలో సగం మంది తనను చంపాలని కోరుకున్నారని.. మరికొందరు తనపై ప్రశంసలు కురిపించి తనను కాపాడారని చెప్పుకొచ్చింది. ఇప్పుడు ఆదా శర్మ చేసిన కామెంట్స్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

# రెడ్ డ్రెస్‌లో రోజా పువ్వులా అందంతో చంపుతున్న కాజల్



టాలీవుడ్ క్రేజీ బ్యూటీ అందాల ముద్దుగుమ్మ కాజల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల చిన్నది కాజల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన అంద చందాలతో ఈ ముద్దుగుమ్మ తెలుగు ప్రేక్షకుల మనసు దోచి, తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది.అందాల చిన్నది కాజల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన అంద చందాలతో ఈ ముద్దుగుమ్మ తెలుగు ప్రేక్షకుల మనసు దోచి, తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది.క్ష్మీ కళ్యాణం మూవీ ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, ఈ మూవీలో తన నటన, అందంతో మంచి ఫేమ్ సంపాదించుకొని టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది.లక్ష్మీ కళ్యాణం మూవీ ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, ఈ మూవీలో తన నటన, అందంతో మంచి ఫేమ్ సంపాదించుకొని టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది.ముఖ్యంగా మగధీర సినిమాలో మిత్రవిందలా , ఓ యువరాణి పాత్రలో కనిపించి, తన నటనతో ఓవర్ నైట్ స్టార్ ఇమేజ్ అందుకుంది. ఆ రోజు నుంచి ఇప్పటి వరకు టాలీవుడ్ క్రేజీ, స్టార్ హీరోయిన్‌గా తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.ముఖ్యంగా మగధీర సినిమాలో మిత్రవిందలా , ఓ యువరాణి పాత్రలో కనిపించి, తన నటనతో ఓవర్ నైట్ స్టార్ ఇమేజ్ అందుకుంది. ఆ రోజు నుంచి ఇప్పటి వరకు టాలీవుడ్ క్రేజీ, స్టార్ హీరోయిన్‌గా తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.టాలీవుడ్ స్టార్ హీరోల అందరిసరసన నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తెలుగులో అంతగా అవకాశాలు లేకపోవడంతో వచ్చిన ప్రాజెక్స్ చేస్తూ తన ఫ్యామిలీకే సమయం కేటాయిస్తుంది.టాలీవుడ్ స్టార్ హీరోల అందరిసరసన నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తెలుగులో అంతగా అవకాశాలు లేకపోవడంతో వచ్చిన ప్రాజెక్స్ చేస్తూ తన ఫ్యామిలీకే సమయం కేటాయిస్తుంది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా తన భర్తతో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. అవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. అందులో రెడ్ కలర్ డ్రెస్‌లో ఈ బ్యూటీ చాలా క్యూట్‌గా ఉంది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా తన భర్తతో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. అవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. అందులో రెడ్ కలర్ డ్రెస్‌లో ఈ బ్యూటీ చాలా క్యూట్‌గా ఉంది.

# అనిరుధ్– కావ్య మారన్ ప్రేమ పుకార్లు



కోలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచంద్రన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ ప్రేమలో ఉన్నారని సోషల్ మీడియాలో పుకార్లు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఇప్పటికే ఈ జంట రిలేషన్‌పై పలు వార్తలు వెలువడ్డా, తాజాగా ఓ వైరల్ వీడియోతో ఈ గాసిప్స్‌కి మళ్లీ బలం చేకూరింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలో అనిరుధ్, కావ్య మారన్ ఇద్దరూ న్యూయార్క్ వీధుల్లో కలిసి షికార్లు చేస్తూ కనిపించారు. ఓ అమెరికన్ యూట్యూబర్ తీసిన వీడియోలో అనుకోకుండా వీరిద్దరూ కనిపించడంతో, అభిమానులు ఆశ్చర్యపో యారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు "సీక్రెట్ లవర్స్ దొరికేశారు!" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇకపోతే, కోలీవుడ్ సర్కిల్‌లో వీరి పెళ్లి వచ్చే ఏడాదిలోనే జరిగే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇరువురు కుటుంబాలకీ ఈ రిలేషన్ గురించి తెలిసినట్టు, పెద్దల అంగీకారంతోనే పెళ్లి జరగబోతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే, ఈ వార్తలపై అనిరుధ్ టీమ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. "వీరిద్దరూ మంచి స్నేహితులు మాత్రమే" అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం అనిరుధ్ దక్షిణాదిలో నంబర్ వన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ధనుష్ త్రీ సినిమాతో కెరీర్ ప్రారంభించి, తక్కువ కాలంలోనే టాప్ స్థాయికి చేరుకున్నాడు. ఒక్కో సినిమాకు సుమారు ?15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడని సమాచారం. ప్రస్తుతం తమిళంలో దళపతి విజయ్ 'జననాయకన్', లోకేష్ కనగరాజ్ 'డీసీ', తెలుగులో నాని 'ది ప్యారడైజ్', ఎన్టీఆర్ 'దేవర 2' చిత్రాలకు సంగీతం అందిస్తున్నారు.మరోవైపు కావ్య మారన్ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ యజమానురాలు, ఛైర్మన్‌గా ఉన్నారు. ఆమెకు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉండగా, ఐపీఎల్ మ్యాచ్‌ల్లో ఆమె కనిపించే ప్రతి సారి ఫ్యాన్స్ ప్రత్యేకంగా ట్రెండ్ చేస్తుంటారు. కాగా, వైరల్ వీడియోతో మళ్లీ హాట్ టాపిక్‌గా మారిన అనిరుధ్%–%కావ్య మారన్ జంట, పెళ్లి వార్తలపై ఏమైన స్పందిస్తారా అన్నది చూడాలి.

# హౌజ్‌లో రాజులు, రాణుల నవ్వుల విందు



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 రోజు రోజుకి ఆసక్తికరంగా మారుతుంది. ఇప్పటికే 66 రోజులు పూర్తి చేసుకున్న ఈ షోలో బుధవారం ఎపిసోడ్ పూర్తిగా ఫన్, ఎంటర్టైన్‌మెంట్‌తో నిండిపోయింది. బిగ్ బాస్ హౌజ్‌ని రాజ్యంగా మలుస్తూ, హౌజ్‌మేట్స్‌కి కొత్త టాస్క్ ఇచ్చారు. అందులో రీతూ, దివ్య, కళ్యాణ్ రాజులు, రాణులుగా వ్యవహరించగా, ఇమ్మాన్యుయెల్, గౌరవ్, సుమన్ శెట్టి, భరణి ప్రజలుగా, తనూజ, నిఖిల్, సంజనా, డీమాన్ పవన్ కమాండర్లుగా నటించారు. ఈ టాస్క్‌లో రాజులు ప్రజల చేత సేవలు చేయించు కుంటూ వినోదాన్ని పంచారు. ఇమ్మాన్యుయెల్ ముఠామేస్త్రి స్టెప్ వేసి ప్రేక్షకులను అలరించగా, సుమన్ శెట్టి వీణ స్టెప్‌తో నవ్వులు పూయించాడు. భరణి, గౌరవ్‌లతో కూడిన ఫన్నీ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి.రీతూ చౌదరి ఈ ఎపిసోడ్‌లో తన ఫన్నీ యాక్టింగ్‌తో మెప్పించింది. ఇమ్మాన్యుయెల్ దగ్గర పులిహోర కలిపే సీన్‌లో ఇద్దరి మధ్య రొమాంటిక్ టచ్ ప్రేక్షకులను అలరించింది. దీనిపై కళ్యాణ్ కామెంట్స్ చేయడంతో రాజు, రాణుల మధ్య చిన్న మిస్‌అండర్‌స్టాండింగ్ చోటు చేసుకుంది. రీతూ, ఇమ్మాన్యుయెల్‌ల మధ్య జరిగిన ఈ సన్నివేశం సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారింది. టాస్క్‌లో మరో హైలైట్ సీన్ తనూజ %–% పవన్ మధ్య ఘర్షణ. తనను వెనకనుంచి టచ్ చేశాడని తనూజ ఫైర్ అవ్వగా, పవన్ మాత్రం అపార్థం చేసుకున్నావని చెప్పాడు. ఇద్దరి ఇక తనూజకు రివేంజ్ ప్లాన్ చేసిన కళ్యాణ్, రీతూ, దివ్య ముగ్గురు తనూజను తీసుకువచ్చి టేబుల్ పై కూర్చొబెట్టండి అని డీమాన్, నిఖిల్ ఇద్దరికి చెప్పారు. దీంతో తనూజను నడు అన్నట్లు డీమాన్ భుజం పై టచ్ చేశాడు. దీనికి చేయి వేస్తున్నావేంట్రా.. నో ఉమెన్ హ్యాండ్ లింగ్, ఏయ్ మ్యాన్ హ్యాండ్లింగ్ అంటీ అంటూ గొడవ స్టార్ట్ చేసింది. రాణి ఆర్డర్ అంటూ నిఖిల్ చెప్తుంటే.. అయితే ఏంటీ.. అబ్బాయిల్లా హ్యాండిల్ చేస్తారేంటీ అనడంతో.. మ్యాన్ హ్యాండిల్ కాదు.. కమాండర్స్ లా చేస్తున్నారని దివ్య చెప్పింది. దీంతో మరింత ఓవర్ గా రియాక్ట్‌మధ్య మాటామాటా పెరిగి హై టెంపరేచర్ సీన్‌గా మారింది.టాస్క్‌లో కమాండర్లు నిఖిల్, పవన్ మరియు ప్రజలు గౌరవ్, భరణి మధ్య పోటీ జరిగింది. ఇందులో నిఖిల్ తన ప్రతిభతో గెలిచి రాజుగా ప్రమోషన్ పొందాడు. దివ్య ఓడిపోయి కమాండర్‌గా మిగిలిపోయింది. రాజులు, రాణులు, కమాండర్లు, ప్రజలుగా హౌజ్‌మేట్స్ వ్యవహరించిన తీరు ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తింది. ఇమ్మాన్యుయెల్ కామెడీ టైమింగ్, రీతూ ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్, సుమన్ శెట్టి ఎంట్రీలు బుధవారం ఎపిసోడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి, 66వ రోజు బిగ్ బాస్ హౌజ్ లో పూర్తిగా నవ్వులు పూయించిన రోజుగా నిలిచింది. టాస్క్ కంటే ఫన్నీ మోమెంట్స్ ఎక్కువ ఎంటర్టైన్ చేశాయి

# బండ్ల గణేష్ వ్యాఖ్యలకి ఎస్‌కేఎన్ కౌంటర్!



ఈ మధ్య సినీ ఈవెంట్లలో సెలబ్రెటీలు మాట్లాడే మాటలే పెద్ద కాంట్రవర్సీలకు కారణమవ తున్నాయి. స్టేజ్‌పై భావోద్వేగంతో లేదంటే ఉత్సాహంతో పలువురు నటులు, నిర్మాతలు మాట్లాడే మాటలు విమర్శలకి కారణమవుత న్నాయి. 'లిటిల్ హార్ట్స్' సినిమా సక్సెస్ మీట్‌లో బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆయన సినిమా మాఫియా గురించి బహిరంగంగా మాట్లాడడమే కాకుండా, మెగా నిర్మాత అల్లు అరవింద్ గురించి కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ ఈవెంట్‌లోనే నిర్మాత బన్నీ వాసు కౌంటర్ ఇవ్వడంతో గణేష్ మనస్తాపానికి గురయ్యారు. తరువాత 'మిత్రమండలి' సినిమా సందర్భంగా బన్నీ వాసుపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.ఇక 'కె ర్యాంప్' మూవీ ఈవెంట్‌లో బండ్ల గణేష్ మాటలు దుమారం రేపాయి. "కొంతమంది ఒకట్రెండు హిట్లు కొట్టగానే లూసు ఫ్యాంట్లు, కళ్లజోడు, వెరైటీ చెప్పులు వేసుకుని వాట్సాప్ అంటూ ఓవర్ యాక్షన్ చేస్తారు" అంటూ విజయ్ దేవరకొండని లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. దీంతో విజయ్ ఫ్యాన్స్ తీవ్రంగా స్పందించారు. గణేష్ తర్వాత తాను ఎవరినీ ఉద్దేశించి మాట్లాడలేదని వివరణ ఇచ్చినా అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇదే సమయంలో, రష్మిక ప్రధాన పాత్రలో రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వచ్చిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా సక్సెస్ మీట్‌లో ఎస్‌కేఎన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమ య్యాయి. ఆ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్నారు.ఈ క్రమంలో ఎస్‌కేఎన్ మాట్లాడుతూ .. రాజు అప్పుడప్పుడూ కనిపించక పోవచ్చు కానీ ప్రిన్స్ ప్రిన్సే. సింహం అడవిలో ఉన్నా, బోనులో ఉన్నా సింహమే. విజయ్ పడే కష్టమేంటో నాకు తెలుసు. 6%–%9 నెలల్లో బాక్సాఫీస్‌ని షేక్ చేస్తాడు. ఒక్కసారి కొడితే ఫ్లూక్ అంటారు, రెండోసారి కొడితే ఫేక్ అంటారు, మూడోసారి కొడితే దాన్ని ఇండస్ట్రీ షేక్ అం టారు," అని విజయ్‌ని ప్రశంసించారు.ఈ వ్యాఖ్యలు బండ్ల గణేష్ చేసిన కామెంట్లకు ప్రత్యుత్తరంగా ఉన్నట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే గతంలో 'తెలుసు కదా' సక్సెస్ మీట్ సందర్భంగా ఎస్‌కేఎన్, బండ్ల గణేష్‌ని ఆకాశానికెత్తగా ఇప్పుడు అదే వ్యక్తిపై పరోక్షంగా వ్యాఖ్యానించడం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. దీనిపై కొందరు నెటిజన్స్.. మొన్నటి వరకూ పొగిడావు, ఇప్పుడు విజయ్ మెప్పు కోసం టార్గెట్ చేస్తున్నావా? అంటూ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి, బండ్ల గణేష్ %–% ఎస్‌కేఎన్ %–% విజయ్ దేవరకొండ త్రయం చుట్టూ తిరుగుతున్న ఈ మాటల యుద్ధం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794